3

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

'భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్"

శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధనీ సభ, తిరుమల వారిచే
ప్రచురింపబడుచున్నది

సంపుటి : 1 జనవరి 1998 సంచిక - 7



నైమిశారణ్యమున ప్రతిష్ఠితమైన
శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారు

Regd. No. H/APM/12 December '97

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల
శ్రీ విఖనస ఆశ్రమం 1997లోని ముఖ్య ఘటనలు

సేకరణ : చి॥ డి. శ్రీనివాస దీక్షితులు, తిరుమల
చి॥ డి. రాఘవ దీక్షితులు, తిరుమల

1. సభలు - సమావేశములు :

- జూలై 19, 20, 21 తేదీలలో SVDSV సభ కార్యవర్గ సమావేశము, మరియు సర్వసభ్య సమావేశములు జరిగినవి. ఈ సందర్భంగా 19 మంది పండితులకు సన్మానము జరిగినది.
- ఆగస్ట్ 18వ తేదీన శ్రీ విఖనసాచార్యుల వారి తిరు నక్షత్రము జరిగినది. ఈ సంవత్సరము ఈ కార్యక్రమమును తిరుమల తిరుపతి దేవస్థానం వారు శ్రీ అన్నమాచార్య కళామందిరములో జరిపించుట విశేషము.
- ఆగస్టు 28, 29 తేదీలలో శ్రీ విఖనసాచార్యుల వారి అవతరణోత్సమును తిరుమల తిరుపతి దేవస్థానముల వారు, తిరుమలలోని ఆస్థాన మండపములో జరిపించినారు.
- సెప్టెంబరు 17వ తేదీన SVDSV సభ కార్యవర్గ సమావేశము మరియు సర్వసభ్య సమావేశములు జరిగినవి.
- 7-11-97 అత్రి మహర్షి తిరునక్షత్రము తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే ఆస్థానమంటపం, తిరుమలలో జరుపబడినది.

2. యజ్ఞములు - శ్రీ విఖనసాశ్రమము, తిరుమలలో జరిగినవి.

- మార్చి 23, 24 తేదీలలో అష్టోత్తర కలశ స్నపన మరియు లక్ష్మీ నారాయణ పూజలను ధార్మిక పరిషత్ సంస్థ తెనాలి వారి తరపున కార్యదర్శి శ్రీ బృందావనం శ్రీమన్నారాయణ జరిపించినారు.
- ఆగస్టు 16వ తేదీన నవగ్రహ హోమాన్ని అమెరికాకు చెందిన శ్రీ కోట ఎల్. శాస్త్రి గారు జరిపించినారు.
- అక్టోబర్ 19వ తేదీన శ్రీ సుదర్శన హోమాన్ని కర్ణాటక అగ్రికల్చరల్ మంత్రి వర్యులు శ్రీ బైరిగౌడ గారిచే జరిపించబడినది.
- డిశంబర్ 17వతేది నుండి 21వ తేది వరకు శ్రీ సూక్త, పురుష సూక్త పురశ్చరణ మహాయజ్ఞమును శ్రీ శక్తి విలాస్ మిషన్ గురుదేవులు పూజ్యశ్రీ డా॥ ఇ. శ్రీ కుమార్ జీ గారిచే జరిపించబడినది.

3. సమారాధనలు - శ్రీ విఖనసాశ్రమములో జరుపబడినవి :

- ఆగస్టు 28, 29 తేదీలలో శ్రీ విఖనస మహర్షి తిరునక్షత్రమును T.T.D. వారు జరిపిన సందర్భంగా సమారాధన జరుపబడినది.
- శ్రీవారి బ్రహ్మోత్సవముల సందర్భముగా రోజుకు 400 మంది వేద పండితులకు వైఖానసులకు మద్రాసుకు చెందిన శ్రీ వెంకటేశ్వర మరియు విఘ్నేశ్వర ట్రస్టు వారు పదిరోజులు వారి ఖర్చులతో సమారాధన జరిపినారు.
- డిశెంబర్ 17 నుండి 21వ తేదీ వరకు శ్రీ సూక్త, పురుష సూక్త యజ్ఞం సందర్భంగా, ఢిల్లీకి చెందిన శ్రీ శివశక్తి విలాస్ మిషన్ వారు రోజుకు 600 మందికి వారి ఖర్చులతో సమారాధన జరిపినారు.

4. వైఖానస గ్రంథావిష్కరణ :

- 1-6-97 తేదీన తిరుమల శ్రీవారి ఆలయంలో భారత రాష్ట్రపతి డా॥ శంకర దయాళ్ శర్మ గారిచే 'ప్రకీర్ణాధికార' గ్రంథము ఆవిష్కరించబడినది.
- 17-7-97న భారత రాష్ట్రపతి డా॥ శంకర్ దయాళ్ శర్మగారిచే 'యజ్ఞాధికార' గ్రంథావిష్కరణ జరిగినది.

5. శుభకార్యములు :

- శ్రీ విఖనసాశ్రమములోని "శుభశ్రీ కళ్యాణ మంటపము" లో 1997 సం॥లో 31 వివాహాది శుభకార్యక్రమములు జరిగినవి.

Edited, Printed & Published by D. Vikhanasacharyulu,
Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha,
Tirumala. Printed at Vani Press, Vijayawada - 520 002.

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

"భక్త్యా భగవంతం నారాయణమర్చయేత్"

సంపుటి 1 | జనవరి '98 | సంచిక 7

సంపాదకీయం

సంఘ సేవ చేయాలనే సంకల్పము, తపన, ఆలోచన మానవ సహజము. కుటుంబ పోషణ, వృత్తి వ్యాపారాదులు జరుపుకుంటూ కూడ సంఘసేవ చేయవచ్చును. సర్వసంగ పరిత్యాగులై సంఘసేవ చేసేవారున్నారు. సంఘసేవే ఒక వృత్తిగా, ఒక వ్యాపారముగా చేసేవారూ ఉన్నారు. ఒక వ్యక్తిగా తన పాటికి తాను సంఘసేవ చేసుకుంటూ పోయే అజ్ఞాత వ్యక్తులూ ఉన్నారు. సమిష్టిగా సంఘాల ద్వారానో, సమాజముల ద్వారానో సంఘసేవ చేసేవారున్నారు. యివన్నీ ఒక ఎత్తు అయితే దేశసేవ, సమాజసేవ, సంఘసేవలే మా ఆదర్శాలని రాజకీయ పార్టీలు చెప్పుకుంటున్నాయి, చేస్తున్నాయి కూడాను.

ప్రతి మతంలోను సంఘసేవలకు ప్రాధాన్యత యివ్వబడింది. ఏ దేశంలో వున్నా, ఏ మతంలో వున్నా, ఏ పార్టీలో వున్నా, ఏ వృత్తిలో వున్నా, ఏ వ్యాపారములో యున్నా, సన్యాసి అయినా సంసారి అయినా ప్రతి వ్యక్తికీ సంఘ జీవితం తప్పనిసరి. యితరుల వల్ల తాను సౌకర్యములు పొందుతూ తనవల్ల యితరులు సుఖశాంతులతో వుండాలన్నదే మానవ జీవిత పరమార్థము. మానవునిలో రాక్షసత్వము తొలగించి దైవత్వమును పెంపొందించుటయే అన్ని మతముల ఆశయము.

ఈ సంఘసేవ అనేది మహాసముద్రము వంటిది. మానవునికి కావలసిన అవసరాలు విజ్ఞానపరంగా కానివ్వండి, శారీరకపరంగా కానివ్వండి, జీవనోపాధి పరంగా కానివ్వండి, కుటుంబ పోషణ పరంగా కానివ్వండి ఎన్నో ఎన్నో వున్నాయి. అన్నిటినీ ఒకరే చేయలేరు. ఏ ఒక్క సంస్థా అన్నిటినీ చేయలేదు. అందుచే వివిన్న సంస్థలూ, సమాజాలూ, రాజకీయ పార్టీలూ, మతాలూ కృషి చేస్తున్నాయి. యివన్నీ సమన్వయంతో పనిచేస్తేనే సత్ఫలితాలు వస్తాయి. వీటిలో వైషమ్యాలు కూడదు. వివిధ కార్యక్రమాలు వివిధ సంస్థలు చేయాలనేదేమీ లేదు. ఒకే కార్యక్రమం వివిధ సంస్థలు చేబట్టవచ్చును. ఒకే సంస్థ వివిధ కార్యక్రమాలు చేబట్టవచ్చును. అన్నింటి ధ్యేయమూ ఒకటే. అదేమిటంటే మానవులూ, జీవరాశులూ, దేశమూ సుఖసంతోషాలతో ఉండాలనీ, ఆరోగ్యంగా వుండాలనీ, అభివృద్ధి దశలో పయనించాలనీ, విజ్ఞానమును పెంపొందించుకోవాలనీ, కష్టసుఖాలలో కలసిమెలసి వుండాలనే భావన. అట్టి సేవా సంస్థలను గౌరవించటం, వాటిలో పనిచేయటం మన కర్తవ్యము.

భగవంతుడు మనకు అమూల్య సంపదను యిచ్చాడు. అది అందరూ అనుభవించాలని భగవంతుని సంకల్పము. భోజన పదార్థాలు ప్రతి సంవత్సరమూ అందరికీ

ఆయనే సమకూరుస్తున్నాడు. ఎలాగంటే ఒక గింజ ధాన్యము వరి, గోధుమ వగైరా వేస్తే ఆ గింజనుంచి వచ్చే మొక్కకు వందలకొలది గింజలను యిస్తున్నాడు. ఒక గింజ నాటితే ఆ చెట్టుకు ప్రతి సంవత్సరం కొన్ని వందల కాయలు, పండ్లు కాస్తున్నాయి. వీటికి కావలసిన నీరు, వెలుతురు, గాలి వగైరా ఏ ఖర్చు లేకుండా ఆయనే సమకూరుస్తున్నారు. సంఘసేవను మొట్టమొదట చేసి చూపిస్తున్నవాడు ఆ భగవంతుడే. యిదంతా యిచ్చి మన దగ్గర ఆయన డబ్బుగాని, వన్నుగాని వసూలు చేస్తున్నాడా ? లేదు. ఆయన కటాక్షమునకు, దయకు అంతు లేదు. అట్టి భగవంతునికి మనం చేయవలసినదేమిటి ? విశ్వాసంతో, భక్తితో ఒక్క ప్రణామము. ఒక్కసారి ఆయన నామస్మరణ.

"పత్రం పుష్పం ఫలం తోయం" యిస్తే తృప్తి పడతాడు ఆ భగవంతుడు.

అట్టి భగవంతుని ఆరాధించుటకే ఆలయాలు. ఆ భగవంతునికి ఎన్నో రూపాలు. దానినిబట్టి ఎన్నో దేవాలయాలు. ఆ ఆలయాలలోనే దేవుడున్నాడా అనే సందేహాలు రాకూడదు. ఆయన సర్వవ్యాపి. అంతర్యామి. మనలో గల సత్త్వ, రజో, తమో గుణ భేదములచే విభిన్న ఆలోచనలు రావచ్చు. వాటిని క్రమబద్ధం చేసుకోవాలి. నిర్గుణ బ్రహ్మను ఆరాధించవచ్చు. సద్గుణ బ్రహ్మనూ ఆరాధించవచ్చు. నిరాకారుని సామాన్యులు తెలుసుకోలేరు. అందుకే సాకార రూపములో విగ్రహారాధన ఏర్పాటు కావించారు.

ఆ విగ్రహారాధన చేసేవారే అర్చకులు. తన స్వార్థము కొరకు కాకుండ పరార్థము కొరకు అనగా యితరుల కొరకు ఆలయాలలో అర్చకులు నిత్యమూ కైంకర్యము చేస్తుంటారు. వారి సంఘసేవ అనిర్వచనీయము. అర్చకవృత్తిలో తీరుబాటు వుండదు. సుప్రభాతము మొదలు ఏకాంత సేవవరకు కైంకర్యము వుంటుంది. తెల్లవారుఝామున లేచి తన కాలకృత్యములు నెరవేర్చుకుని, ఆలయమునకు వెళ్ళి అక్కడ శ్రీ స్వామివారికి ఆరాధన చేసి, వచ్చే భక్తుల కొరకు పూజలు జరుపుతూ, రాత్రి వేళవరకూ డ్యూటీ చేసే వ్యక్తి అర్చకుడు. యితర వ్యాపకాలు వుంటే ఆరాధనకు వ్యవధి చాలదు గనుక ఏ యితర వృత్తీ చేయవీలు కానందున అర్చకుని జీవనోపాధి కొరకు పూర్వులు మడి మాన్యాలు ఏర్పాటు చేశారు.

అట్టి అర్చక వృత్తియే ప్రాధాన్యముగా గలవారిలో మన వైఖానసులు అనాదిగా వుంటున్నారు. వీరిని సంఘసేవలో భగవంతుని తర్వాత ప్రథములుగా చెప్పుకోవాలి. ఆదాయమున్నా లేకపోయినా భగవత్కైంకర్యము చేస్తూ గ్రామమును, గ్రామ ప్రజలను చల్లగా చూడమని భగవంతుని ప్రార్థిస్తూ నిత్యమూ ఈ కార్యక్రమము జరిపిస్తున్న అర్చకుల సంఘసేవను ఏమని చెప్పగలము. వారిని ఆదరించి అభిమానించవలసినది భక్తులు, ప్రజలు. మొదట్లో చెప్పినట్లు అజ్ఞాతంగా తనపాటికి తన కర్తవ్యము నెరవేరుస్తున్న అర్చకుడనే వ్యక్తికి నమస్సుమాంజలులు.

1987 వ సంవత్సరములో చట్టము చేసినా, 19-3-96 లోను 9-5-97 లోనూ సుప్రీంకోర్టు తీర్పులలో అర్చకునికి ఏ యిబ్బందిలేని విధానమును పాటించమని కోర్టువారు అదేశించినారు. దానిని చిత్తశుద్ధితో ప్రభుత్వము అమలుచేయవలసియున్నది. సమాజ సేవే ధ్యేయముగా కృషి చేస్తున్న అర్చక వ్యవస్థకు ఏ యిబ్బందీ రాకూడదని, అధికారుల సహాయము సంపూర్ణముగా వుండవలయుననియూ కోరుకొనుచున్నాము.

- టీ॥ శిఖినాచార్యులు

వేదమన్త్రం

- డా॥ ఆత్రేయ శ్రీనివాసః రెడ్డిపాలెం, కృష్ణా

మంత్రః : మిత్రస్య చర్షణీధృత శ్రవో దేవస్య సానసిం।
సత్యం చిత్ర శ్రవస్తమం। మిత్రో జనాన్యాతయతి ప్రజాననన్మిత్రో దాధార పృథివీ ముతద్యాం। మిత్రః కృష్టీ రనిమిషాభిచష్టే సత్యాయ హవ్యం ఘృతవద్విధేమ ప్రసమిత్ర మర్తో అస్తు ప్రయస్వాన్ యస్త ఆదిత్య శిక్షతి వ్రతేన। నహన్యతే నజీయతే త్వోతో నైన మగ్ం హో అశ్నోత్యన్తితో న దూరాత్॥

భావము : జ్ఞానులైన ప్రాణులను రక్షించుటయే క్రీడగాగల భగవద్రూపుడైన సూర్యునికి బాగుగా నమస్కరించుచున్నాను. ప్రళయ కాలమునందు కూడా నాశనము లేనటువంటి ఆశ్చర్య చేష్టలతో కూడిన సూర్యుని స్తుతించుచున్నాను. ఆ సూర్యుడే పుణ్యపాపములైన ఉభయ కర్మల చేయు వారిని కూడ వారి యొక్క పూర్వ కర్మానుసారముగ ఉత్తర (రాబోవు) కాలమునందు కూడ వారి వారిని ఆయా కర్మలయందు ప్రేరేపించుచున్న వాడగుచున్నాడు. శ్రీ॥ "ద్యౌస్చచంద్రార్క నక్షత్రం ఖం దిశోభూర్మహోదధిః। వాసుదేవస్య వీర్యేణ విధృతాని మహాత్మనః॥ అను ధర్మముచే భూమినంతను ఆ సూర్య భగవానుడే రక్షించుచున్నాడు. దేవతలకు స్వాభావికమైన అనిమిష (రెప్పలు వేయని) దృష్టిచే ప్రకాశించుచు, జ్ఞాన ప్రదానము చేయుచు ప్రజలను రక్షించుచున్నాడు. అవికార (సత్య) స్వరూపుడైన పరమాత్మకు ఘృతయుక్తములైన హవ్యములను నివేదించుచున్నాను. ఎవరైతే భగవదారాధన చేయనిదే అన్నాదికము భుజింపనని వ్రతముగా భావించి అట్లాచరించుచున్నారో వారికి బ్రహ్మానుభవమైన అన్నమును సర్వదా కల్పించుచున్నాడు. ఓ భగవన్మూర్తీ ! నీ ఆరాధనము వలన మృత్యువు మమ్ములనాశింపదు. ఏ జంతుజాలము మమ్మునశింపచేయదు. పూర్వాపర జన్మలయందు యీ జన్మమందు కూడ పాపములు మమ్ములను స్పృశింపవు. ఇట్టి విశేష గుణయుక్తుడవైన నిన్ను ఉదయించు సమయమున ధ్యానించుచు నమస్కరించుచున్నాను.

ఇది యజుర్మంత్రము. దీనిని ఉదయకాల సంధ్యా వందనమున సూర్యోపస్థానమంత్రముగా శ్రీ విఖనసులవారు విధించియున్నారు. సూర్యోదయాత్పూర్వము అర్ఘ్య ప్రదానమిచ్చి, గాయత్రీ మంత్రమును జపించుచు సూర్యోదయము అగుచుండగా పై మంత్రముతో సూర్యభగవానుని ఉపస్థానము (సేవ) చేయవలయునని పరాశరమాధవీయ వచనమై యున్నది.

ఇతిశమ్.

యజ్ఞోవైవిష్ణుః

పంచమహాయజ్ఞ వివరణము

(గత సంచిక తరువాయి)

- శ్రీ పరాశరం రామకృష్ణమాచార్య పాకయాజి,
కుమ్మమూరు.

నిత్య బ్రహ్మయజ్ఞవిధి : ప్రాతస్సంధ్యావందనము చేసుకొని బ్రహ్మ యజ్ఞమునకు యోగ్యమైన ప్రదేశమున దర్భాసనముపైనగాని, దర్భలను తూర్పుఅగ్రములుగాగాని ఉత్తరాగ్రములుగాగాని యుంచి వానిపైనగాని బ్రహ్మాసనముగా కూర్చుండి తూర్పుముఖముగా బ్రహ్మయజ్ఞము చేయవలెను. రెండుసార్లు ఆచమనము చేసి రెండు చేతులకు పవిత్రములు ధరించవలెను. మూడు సార్లు ప్రాణాయామము చేయవలయును. సంకల్పముచెప్పి బ్రహ్మయజ్ఞేన యక్ష్యే అని చెప్పవలెను. బ్రహ్మాంజలిగాయుండి వేదమంత్రములను అధ్యయనము చేయవలయును.

హరిః ఓం, హరిః ఓం, ఓం భూః తత్సవితుర్వరేణ్యం, ఓంభువః భర్గో దేవస్య ధీమహి, ఓగ్ం సువః ధియో యోనః ప్రచోదయాత్. (ఇతి పచ్ఛోవ్యస్తాం) ఓం భూర్భువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ఓగ్ం సువః ధియోయోనః ప్రచోదయాత్ (ఇత్యర్ధర్చశః వ్యస్తాం) ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్. (ఇతి సమస్తాం సావిత్రీం జప్త్వా).

హరిః ఓం, హరిః ఓం. ఇషేత్వోర్జేత్వా వాయవస్థో పాయనస్థ దేవోవస్సవితా ప్రార్పయతు శ్రేష్ఠతమా యకర్మణ ఆప్యాయధ్వమఘ్ని యా దేవ భాగమూర్జస్వతీ : పయస్వతీ : ప్రజావతీరనమీవా అయక్ష్మా మావస్తేన ఈ శతమాఘశగ్ం సో రుద్రస్య హేతి : పరివోవృణక్తు ధ్రువా అస్మిన్ గోపతౌస్యాత బహ్వీర్యజమానస్య పశూన్పాహి 'ం' యజ్ఞస్య ఘోషదసి ప్రత్యుష్టగ్ం రక్షః ప్రత్యుష్టా అరాతయః ప్రేయమగా ద్ధిషణా బర్హిరచ్ఛ మనునాకృతా స్వధయా వితప్తాత ఆవహన్తి కవయః పురస్తా ద్దేవేభ్యో జుష్టమిహబర్హి రాసదే దేవానాం పరిషూతమసి వర్షవృద్ధమసి దేవబర్హిర్మాత్వా ఒన్యఙ్మాతిర్యక్పర్వతే రాధ్యాస మాచ్ఛేత్తాతే మారిషం దేవబర్హిశత వల్శం విరోహ సహస్రవల్శా వివయగ్ం రుహేమ పృథివ్యా స్సంపృచః పాహి సుసంభృతాత్వా సంభరామ్యదిత్యైరాస్నా ఒ సీం ద్రణ్యై సంనహనం పూషాతే గ్రంధింగ్రధ్నాతుసతేమా ఒఒ స్థాదింద్ర స్యత్వా బాహుభ్యాముద్య చ్ఛే బృహస్పతే ర్మూర్ధ్నా హరా మ్యుర్వంతరిక్ష మన్విహి దేవం గమమసి ॥ ౨ ॥

శుంధధ్వం దైవ్యాయ కర్మణే దేవయజ్యాయై మాతరిశ్వనో ఘర్మో ఒసి ద్యౌరసి పృథివ్యసి విశ్వధాయాఅసి పరమేణ ధామ్నా దృగ్ం హస్వ మాహ్వోర్వసూనాం పవిత్రమసి శ్రతధారం వసూనాం పవిత్రమసి సహస్రధారగ్ం హుతస్తోకో హుతోద్రప్స్ ఒగ్నయే బృహతే నాకాయస్వాహా ద్యావాపృథివీభ్యాం సావిశ్వాయుస్సా విశ్వవ్యచాస్సా విశ్వకర్మా సంపృచ్యధ్వమృతావరీ రూర్మిణీర్మధుమత్తమా మంద్రా ధనస్య సాతయే సోమేనత్వా ఒఒ తనచ్ఛిద్రాయ దధి విష్ణోహవ్యగ్ం రక్షస్వ ॥ ౩ ॥

నైమిత్తిక బ్రహ్మయజ్ఞవిధి : శ్రీవైఖానస కల్ప సూత్రమున "నైమిత్తికం ఋతంచ సత్యంచ, దేవకృతస్య, యన్మేగర్భే, తరత్సమందీ, వసోఃపవిత్రం, జాతవేదసే, విష్ణోర్నుకం, సహస్రశీర్షా, ఏకాక్షరం, అత్వాహార్షం, త్వమగ్నే, పవస్వ అదీన్వాధ్యాయమధీయీత" (1 ప్ర - 4 ఖ - 14 సూ) "నైమిత్తికమృతంచసత్యంచేత్యాది సూక్తాని చతుర్వేదాది మంత్రా న్వా ఒప్యధీయీత" (9ప్ర - 13 ఖం

5 సూ) "సౌరీభిః ఋగ్భిర్యధాకామా మాదిత్యంచోపతిష్ఠేత "(1 ప్ర - 4 ఖ- 15సూ) అని చెప్పినందున నిత్యబ్రహ్మయజ్ఞ అధ్యయనానంతరం 1) ఋతంచసత్యంచ... సువాన ఇందుః, 2) దేవకృతస్యైనసో... సర్వస్యైనసో... సర్వస్మై పాప్మనోవేష్టిరసి, 3) యన్మేగర్భే.... తత్పావ మానీభిరహంపునామి, 4) తరత్సమందీ... తరత్సమందీ ధావతి, 5) వసోఃపవిత్రం... శతధారేణబభూవ, 6)జాతవేదసే... సౌభగమాయజస్వ, 7) విష్ణోర్నుకం... స్థవిరస్యనామ, 8) సహస్రశీర్షాపురుషః... నస్తిదేవాః, 9) ఏకాక్షరం...బుద్ధిమతీత్యతిష్ఠతి, 10) ఆత్వాహార్షం.... బలిహృతస్కరత్, 11) త్వమగ్నేరుద్రో... జ్యోతీగ్ం ష్యర్చయః, 12) పవస్వ విశ్వచర్షణే... తేనమామృళజీవసే, అను సూక్తములను పఠించి "అదిత్యావ్ఏష ఏతన్మండలం...' బ్రహ్మభూర్భువస్సువరోం" అను సౌరమంత్రముల చేత సూర్యోపస్థానము చెప్పవలెను. ద్వాదశసూక్తపారాయణ చేయుటకు వీలుకానిచో కనీసము 1) ఇషేత్వోర్జేత్వా.... పశూన్పాహి, 2) "అగ్నిమీళే పురోహితం యజ్ఞస్యదేవ మృత్విజం, హోతారం రత్నధాతమం." 3) "అగ్నఆయాహివీతయే గృణానో హవ్యదాతయే నిహోతాసత్సిబర్హిషి", 4) "శన్నోదేవీరభిష్టయ ఆపోభవంతు పీతయే శంయోరభిస్రవంతునః" అను చతుర్వేదాది మంత్రములనైనా పఠించి సూర్యోపస్థానము చెప్పవలెను.

N.B : నిత్యబ్రహ్మయజ్ఞము, నైమిత్తిక బ్రహ్మయజ్ఞమును గురించి శ్రీవిఖనసముని వైఖానసకల్పసూత్రమున స్పష్టముగా వివరించి యున్నారు. కాని కొందరు మన సూత్ర విషయములను వదలి ఆపస్తంబ సూత్రముననుసరించుపద్ధతిని ఆచరించుచున్నారు. అది ఏమన."ఋగ్వేదః ప్రీణాతు ఇత్యాదిభి : త్రిరాచమ్య, అధర్వాంగిరసేత్యాదిభిః తత్తదంగాని సంస్పృశ్య. అని యుండుటచే. ఋగ్వేదః ప్రీణాతుమొదలైన మంత్రములచే మూడు సార్లు ఆచమనముచేసి. అథర్వాంగిరః ప్రీణాతు అనుమంత్రముచే కపోలములను ముఖమును - బ్రాహ్మణాని ప్రీణంతు । పాణి పాదములు - ఇతి హాసాः ప్రీణంతు । శిరస్సు - పురాణాని ప్రీణీంతు - చక్షుషీ - కల్పాగాధాः ప్రీణంతు ! ముక్కు - నారాశగ్ం సీ ः ప్రీణంతు, చెవులు. విష్ణుఃప్రీణాతు । హృదయం - అగ్నిఃప్రీణాతు । అనుమంత్రములచే స్పర్శన, ప్రోక్షణలు చేయుచున్నారు. యదపాంక్రూరమితి జలమభిమంత్రణము, అమృతోపస్తరణ మసీతి జలసంప్రార్థనము, ఋతంత్వాసత్యేనేతి ఆత్మపరిషేచన (శిరస్సు చుట్టు), ఆద్యమభీతి జలగ్రహణము, అర్వాంచమితి జలోద్ధరణము చేసి బ్రహ్మాంజలి గాయుండి బ్రహ్మసంధత్తమను మంత్ర భాగమును సుతమా జుహోమి వరకును వ్యాహృతులను పఠించి వృష్టిరసి మంత్రముచే అపఉపస్పర్శనచేసి సావిత్రిమంత్రమును చతుర్వేదాది మంత్రములును పఠించున్నారు. ఈ విధముగా చేయువారు బ్రహ్మయజ్ఞాంతమున కాండర్షి తర్పణ కూడా చేయుచున్నారు. వైఖానసకల్పసూత్రమున ఉపనయనానంతరం వ్రతబంధ విసర్గల యందు మాత్రము కాండర్షితర్పణ చెప్పబడియున్నది. కావున వైఖానససూత్రానుయాయులు విఖనససూత్రములో చెప్పిన సమంత్ర కాచమనము, బ్రహ్మయజ్ఞము నిత్యము, నైమిత్తికములందు చెప్పిన విధముగాను మాత్రమే చేసి సూత్ర విరుద్ధముగా యుండెడి ఆచారములనుమార్చుకొనవలసినదిగా ప్రార్థన. నైమిత్తిక బ్రహ్మయజ్ఞము నందలి ద్వాదశసూక్తముల పారాయణ ఆవశ్యకత నాచేరచింపబడిన యజ్ఞవివరణ గ్రంథమునందు విపులముగా వ్రాయుబడినది. గ్రంథవిస్తరభీతిచే ఇందు వ్రాయలేదు. కావలసిన వారు ఆ గ్రంథమును చూడవలయును.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

కృతజ్ఞతలు

D. విఖనసాచార్యులు, కార్యదర్శి
శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ

నూతన సంవత్సరం 1998 లో అడుగు పెట్టుచున్నాము. ఒక్కసారి 1997 సంవత్సరంలో సభవారు చేబట్టిన కార్యక్రమాలు, దానికి సహకరించినవారిని గురించి ఆలోచిద్దాము. 1997 సంవత్సరంలో వైఖానస గ్రంథముల పునర్ముద్రణ, వైఖానస పత్రికా నిర్వహణ, వైఖానస మహర్షుల తిరునక్షత్రముల కార్యక్రమములు విజయవంతముగా జరిగినవి. వాటిని నిర్వహించుటలో ఎంతోమంది వ్యక్తులు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను నిస్వార్థ సేవలు, సహకారమునూ అందించారు. నూతన సంవత్సరారంభములో వారికి కృతజ్ఞతలు తెలుపుకొనుచూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొనుచున్నాము.

I. గ్రంథముద్రణ

1. వైఖానస గ్రంథముల ముద్రణా కార్యక్రమము చేబట్టిన తిరుమల తిరుపతి దేవస్థాన యాజమాన్యమునకు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ M. K. R. వినాయక్ I.A.S. గారికి, శ్రీ N. S. రామమూర్తి, ఎడిటరు మరియు వారి సిబ్బందికి, T.T.D. ప్రెస్సు సూపరింటెండ్‌గారికి, వారి సిబ్బందికి, తదితర సిబ్బందికి మా నమోవాకములు.

2. S. V. D. S. V. సభా కార్యవర్గ సభ్యులకు, గౌరవ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

అధ్యక్షులు :
శ్రీ ఎ. రామస్వామిదీక్షితులు, తిరుపతి

ఉపాధ్యక్షులు :
శ్రీ టి. రామాచార్యులు, తెనాలి
శ్రీ పి. సీతారామభార్గవ, కోరుకొండ

సెక్రటరీ :
శ్రీ డి. విఖనసాచార్యులు, తిరుపతి

జాయింటు సెక్రటరీ :
శ్రీ బి. పార్థసారథి. తిరుపతి
శ్రీ వి. రామకృష్ణమాచార్యులు, విజయవాడ

ట్రెజరర్ :
శ్రీ డి. రాఘవదీక్షితులు, తిరుమల

సభ్యులు :
శ్రీ ఎ.యస్. నారాయణదీక్షితులు, తిరుపతి
శ్రీ యం.కె. శ్రీనివాసభట్టాచార్యులు, తిరుమల
శ్రీ డి. శ్రీనివాసదీక్షితులు, తిరుమల
శ్రీ జి. ప్రభాకరాచార్యులు, తిరుమల
శ్రీ ఎ. వేణుగోపాలదీక్షితులు, తిరుపతి
శ్రీ వాడపల్లి శ్రీరామచంద్రమూర్తి, తిరుపతి
శ్రీ యన్. భావనారాయణమూర్తి, తిరుపతి
శ్రీ జి. శ్రీనివాసమూర్తి, ఒంగోలు
శ్రీ యు. సీతారామాచార్యులు, ఒంగోలు
శ్రీ యన్. వి. సీతారామాచార్యులు, బాపట్ల
శ్రీ ఆర్. శ్రీనివాసాచార్యులు, తెనాలి
శ్రీ డి. రామమూర్తి, గుంటూరు
శ్రీ బి. ధన్వంతరి ఆచార్యులు, బందరు
శ్రీ అంగర రాజగోపాలాచార్యులు, కాకినాడ
శ్రీ కె.వి.యస్.ఆర్.యన్. ఆచార్యులు, రాజమండ్రి

శ్రీ యస్. రాధాకృష్ణమాచార్యులు, హైదరాబాద్
శ్రీ బి. వి. కృష్ణమాచార్యులు, హుజూర్‌నగర్

గౌరవ సభ్యులు :

డా॥ డి. కృష్ణస్వామిఅయ్యంగార్, నల్లూరు
శ్రీ వి. నరసింహాచార్యులు, కాకినాడ
శ్రీ యస్.వి. రామశర్మ, అమలాపురం
శ్రీ డి. శ్రీనివాసకృష్ణ, వణుకూరు
శ్రీ పి. నారాయణరావు, పెదపాడు
శ్రీ డి. సారంగపాణి అయ్యంగారు, హైదరాబాద్
శ్రీ డి. కోదండరామాచార్యులు, వణుకూరు
శ్రీ ఎ. రంగాచార్యులు, విజయవాడ

3. గ్రంథ ముద్రణకు గాను వ్రాతప్రతులను ఇచ్చి సహకరించిన దిగువవారికి కృతజ్ఞతలు.

1. శ్రీ M. K. శ్రీనివాస భట్టాచార్యులు, తిరుమల.
2. శ్రీ దీవి కృష్ణస్వామయ్యంగారు, నల్లూరు.
3. శ్రీ N. వికనస భట్టాచార్యులు, నల్లూరు.
4. శ్రీ R. శ్రీనివాసాచార్యులు, పాతరెడ్డిపాలెం (గుంటూరు)
5. శ్రీ A. శ్రీనివాసాచార్యులు, రెడ్డిపాలెం (కృష్ణా)
6. శ్రీ P. రామకృష్ణమాచార్యులు, కుమ్మమూరు.
7. శ్రీ P. వెంకటకృష్ణమాచార్యులు, పెనుగంచిప్రోలు.
8. శ్రీ పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దాపురం.
9. శ్రీ బృందావనం శ్రీనివాసాచార్యులు, గూడవల్లి.
10. శ్రీ శ్రీనివాసుల వెంకట రాఘవా చార్యులు, నందమూరు.
11. శ్రీ P. భోగశ్రీనివాసమూర్తి ప్రసాదు, చోబ్రోలు
12. శ్రీ P. వెంకటలక్ష్మీ నరసింహాచార్యులు, కపిలేశ్వరపురం.
13. శ్రీ వాడపల్లి అయ్యమాచార్యులు, కాండ్రేగుల.
14. శ్రీ A. రంగాచార్యులు, విజయవాడ.
15. శ్రీ V. వెంకట సీతారామ హనుమంతా చార్యులు, విజయవాడ.
16. శ్రీ వాడపల్లి శేషావతారం, కరకుదురు.
17. శ్రీ వాడపల్లి జానకిరామానుజార్యులు, పాలమూరు.
18. శ్రీ రొంపిచర్ల శ్రీనివాస్, హైదరాబాదు.

4. గ్రంథముద్రణ త్వరితముగా కావలయుననే సంకల్పముతో శ్రమించి, కష్టపడి పనిచేసిన దిగువ పండితులకు ఎంతయో ఋణపడియున్నాము. నా జాబులద్వారా వారి మనస్సు నొప్పించి కూడ యున్నానేమో. అందులకు క్షమించవలయును. వారందరికీ నా సహస్రానేక నమస్కారములు.

1. శ్రీ అత్తిలి గోపాలకృష్ణమాచార్యులు, నరసాపురం.
2. శ్రీ దీవి వెంకట రామాచార్యులు, గుంటూరు.
3. శ్రీ దీవి కృష్ణస్వామయ్యంగారు, నల్లూరు.
4. శ్రీ నల్లూరు వికనస భట్టాచార్యులు, నల్లూరు.
5. శ్రీ వాడపల్లి జానకి రామానుజాచార్యులు, మామిడూరు.
6. శ్రీ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు, రెడ్డిపాలెం. (కృష్ణా)

7. శ్రీ M. K. శ్రీనివాస భట్టాచార్యులు, తిరుమల.
8. శ్రీ P. వెంకట రమణాచార్యులు, విజయవాడ.
9. శ్రీ P. వెంకట నరసింహాచార్యులు, గుంటూరు.
10. శ్రీ ఖండవల్లి హనుమత్ శేషాచార్యులు, కాకినాడ.
11. శ్రీ N. A. K. శ్రీనివాసాచార్యులు, తిరుమల.
12. శ్రీ S. ముత్తు కృష్ణన్, కోయంబత్తూరు.

5. గ్రంథములు చక్కగా ముద్రించుటలో సహకరించి, స్వంతపనిగా శ్రమించుచున్న దిగువ చెప్పబడిన ముద్రణాలయములవారికి కృతజ్ఞతలు. ధరలు గిట్టుబాటుగా యున్ననూ, లేకున్ననూ వాటిని గురించి ప్రస్తావించక ఈ పని పూర్తి చెయ్యాలనే ఉద్దేశ్యముతో వారు సహకరించుట ప్రశంసనీయము.

1. శ్రీ అగ్నిహోత్రం రంగాచార్యులు, M/s వాణిప్రెస్, విజయవాడ.
2. శ్రీ కిషోర్ ప్రభల, M/s. Prabhala Hi-tech Enterprises Pvt. Ltd. గుంటూరు.
3. శ్రీ K. రామలింగేశ్వర్, M/s. Omkar Graphics, గుంటూరు.
4. శ్రీ G. వీరబ్రహ్మం, - M/s. Bhagyam Quality Printers, Madras.

6. గ్రంథ ముద్రణయన్న సామాన్యమైన పనికాదు. ఎంతో spade work చేయవలసియున్నది. ఇవి ఉద్యోగ బాధ్యతగా కాక స్వంత పనిగా ఎప్పుడంటే అప్పుడు, ఎక్కడికంటే అక్కడికి తిరుగుచూ శ్రమపడి, కార్య సాధనలో సహకరించుచున్న దిగువ పేర్కొన్న చిరంజీవులకు ఆశీస్సులు. వారి శ్రమ మరువరానిది.

1. చి॥ డి. శ్రీనివాసదీక్షితులు, తిరుమల.
2. చి॥ G. ప్రభాకరాచార్యులు, తిరుమల
3. చి॥ R. వాసుదేవ భట్టాచార్యులు, తిరుమల.
4. చి॥ N.V.V.N. దీక్షితులు, తిరుమల.
5. బి. లక్ష్మీనాథ్, తిరుపతి
6. వి.యస్. రామశేషు, విజయవాడ

II. శ్రీ వైఖానస పత్రికా నిర్వహణ :

1. పత్రికా నిర్వహణ కార్యక్రమము చేబట్టవలయునని దృఢసంకల్పముతో నిర్ణయము చేసి, సంఘసేవ చేయుచున్న సభ సభ్యులకు, కార్యవర్గము వారికి ఎంతయో ఋణపడియున్నాము. వారందరికీ నమస్సుమాంజలులు.

2. పత్రికను ఈ సభవారి పేర మార్పించుటలో సహకరించిన

1. శ్రీ పెద్దింటి అప్పలాచార్యులు, అమలాపురం.
2. శ్రీ Ch. B. R. K. ఆచార్యులు, కొత్తలంక.
3. శ్రీ P. సీతారాము భార్గవ, కోరుకొండ.
4. శ్రీ S. V. రామశర్మ, అమలాపురం.
5. శ్రీ V. రామకృష్ణమాచార్యులు, విజయవాడ. వీరందరికీ మా కృతజ్ఞతలు.

3. పత్రికను ప్రచురించుటలో అహర్నిశములు కృషి చేయుచున్న శ్రీ V. రామకృష్ణమాచార్యులు, విజయవాడ, శ్రీ A. రంగాచార్యులు, విజయవాడవారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు.

వారితోపాటు సంపాదకవర్గ సభ్యులుగా యుండి తగు నిర్ణయములతో పత్రికను రూపొందించి సహకరించిన/సహకరించుచున్న దిగువవారికి మా నమస్సుమాంజలులు.

1. కీ॥శే॥ శ్రీ A. యోగానందనరసింహాచార్యులు (విజయవాడ)
2. శ్రీ D. వేంకట రామాచార్యులు (గుంటూరు)
3. శ్రీ A. శ్రీనివాసాచార్యులు (రెడ్డిపాలెం)
4. శ్రీ P. వెంకట రమణాచార్యులు (విజయవాడ)
5. శ్రీ వాడపల్లి జానకి రామానుజాచార్యులు (మూముడూరు)
6. శ్రీ P. సీతారామ భార్గవ (కోరుకొండ)
7. శ్రీ D. కోదండరామాచార్యులు (వణుకూరు)
8. శ్రీ D. నరసింహ దీక్షిత్ (గుంటూరు)

4. పత్రికయొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపరచి, పత్రికను ప్రోత్సహించుటకుగాను సభ్యులుగా చేరిన మహారాజ పోషకులకు, రాజపోషకులకు, పోషకులకు, జీవిత సభ్యులకు, చందాదారులకు మా కృతజ్ఞతలు. వారి పేర్లు దిగువన చూడుడు.

మహారాజ పోషకులు

శ్రీ వైఖనస ట్రస్ట్, తిరుమల

రాజపోషకులు

శ్రీ వింజరపు శ్రీనివాసమ్, ఏలూరు
శ్రీ డా॥ పెద్దింటి శీతారామభార్గవ - కోరుకొండ
శ్రీ డా॥ అగ్నిహోత్రం రంగాచార్యులు, విజయవాడ
శ్రీ డా॥ దీవి కోదండరామాచార్యులు, వణుకూరు
శ్రీ డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు, విజయవాడ
శ్రీ కె.వి.యస్. ఆర్. యన్. ఆచార్యులు, రాజమండ్రి
శ్రీ ఎ. సనత్‌కుమార్, తిరుపతి

పోషకులు

శ్రీ గోవర్ధనం వెంకటనాధాచార్యులు, ద్వారకాతిరుమల
శ్రీ దీవి. వైఖనసాచార్యులు, తిరుపతి
శ్రీ దీవి శ్రీనివాసదీక్షితులు, తిరుమల
శ్రీ మాడంబాకం శ్రీనివాసభట్టాచార్యులు, తిరుమల
శ్రీ గంజాం ప్రభాకరాచార్యులు, తిరుమల
శ్రీ ముక్తేవి సీతారామాంజనేయప్రసాద్, మచిలీపట్నం
శ్రీ పి.వి.యమ్.ఆర్. దేశిక అయ్యంగార్, గుంటూరు
శ్రీ బృందావనం నరసింహబాబా, షహిదాబాద్
శ్రీ అర్చకం రామస్వామిదీక్షితులు, తిరుపతి
శ్రీ వేదాంతం నరసింహాచార్యులు, కాకినాడ
శ్రీ దీవి శీతారామాచార్యులు, విజయవాడ

జీవిత సభ్యులు

శ్రీ టి. జయనరసింహాచార్యులు, జగ్గయ్యపేట
శ్రీ యస్. పెరుమాళ్లాచార్యులు, పళ్లంకుర్రు
శ్రీ పి.వి. నారాయణాచార్యులు, ఢిల్లీ
శ్రీ పి.జె. నరసింహాచార్యులు, విజయవాడ
శ్రీ పి. కృష్ణమాచార్యులు, కాకినాడ
శ్రీ పి.వి.వి. సత్యనారాయణమూర్తి, జొన్నాడ
శ్రీ వి. నరసింహాచార్యులు, కాకినాడ
శ్రీ ఎ.వి.వి.జి. కృష్ణమూర్తి, కాకినాడ
శ్రీ బి. దేశికాచార్యులు, విశాఖపట్నం
శ్రీ కె. కేశవాచార్యులు, సామర్లకోట

శ్రీ వి. సింగరాచార్యులు, కాకినాడ
శ్రీ యస్. వెంకటాచార్యులు, ఎ. గోపవరం
శ్రీ డి.వి. సూర్యనారాయణాచార్యులు, పరవాడ
శ్రీ డి. శ్రీనివాసదీక్షితులు, తెలికచెర్ల
శ్రీ డి. శ్రీనివాసకృష్ణ, వణుకూరు
శ్రీ ఆర్. భరతాచార్యులు, హైదరాబాద్
శ్రీ డి. రంగాచార్యులు, స్వర్ణ
శ్రీ పి. కేశవాచార్యులు, పొందూరు
శ్రీ యన్. సత్యనారాయణాచార్యులు, ఈదుమూడి
శ్రీ డి. హనుమాచార్యులు, స్వర్ణ
శ్రీయస్.వి.జి. కృష్ణమాచార్యులు, తాళ్లముదునూరుపాడు
శ్రీ పి.జె.సాయిప్రసాద్, కోరుకొండ
శ్రీయన్.వి. శేషాచార్యులు, విజయవాడ
శ్రీ పి. అనంతాచార్యులు, యానాం
శ్రీ డి. మంగనాధాచార్యులు, నందిగామ
శ్రీ ఎ. వేణుగోపాలదీక్షితులు, తిరుపతి
శ్రీ వి. పార్థసారధి ఆచార్యులు, ముప్పవరం
శ్రీ పి.వి. హెచ్, రాఘవాచార్యులు, అవిడి
శ్రీ ఎ.వి.యల్. నరసింహాచార్యులు,రాజమండ్రి
శ్రీ యస్. శ్రీనివాసమూర్తి, అమలాపురం
శ్రీ బి. కేశవాచార్యులు, తాతపూడి
శ్రీ వై వెంకటరత్నం, తిరుమల
శ్రీ డి. రామమూర్తి, గుంటూరు
శ్రీ పి.వి. నరసింహాచార్యులు, గుంటూరు
శ్రీ యు. సీతారామాచార్యులు, ఒంగోలు
శ్రీ డి. సత్యనారాయణాచార్యులు, పేరాల
శ్రీ పి. శ్రీనివాసరెడ్డి, హైదరబాద్
శ్రీ. పి. నారాయణరావు, పెదపాడు
శ్రీయస్. శ్రీనివాసదీక్షిత్ అయ్యంగార్, బ్రాహ్మణకోడూరు

అటులనే ప్రకటనలద్వారా, విఖనస తాంబూలముల ద్వారా, కళ్యాణ వేదికలద్వారా ఉభయ తారకముగా సహకరించుచున్నవారికి నమస్సుమాంజలులు.

5. పత్రికకు జీవము వ్యాసములు, వ్యాస రచయితలకు పారితోషికము యిచ్చుటలేదు. ఒక పత్రిక కూడా వుచితముగా పంపుట లేదు. అయిననూ నిస్వార్థ సేవా భావముతో, సంఘాభిమానముతో వారి అమూల్య రచనలు పంపి పత్రికకు వన్నె తెచ్చుచున్న దిగువ రచయితలకు సహస్రానేక వందనములు.

1. సర్వశ్రీ A. శ్రీనివాసాచార్యులు, రెడ్డిపాలెం (కృష్ణాజిల్లా).
2. A. గోపాలకృష్ణమాచార్యులు, నరసాపురం.
3. A. రామస్వామి దీక్షితులు, తిరుపతి.
4. M.K. శ్రీనివాస భట్టాచార్య, తిరుమల.
5. D. శ్రీనివాస దీక్షితులు, తిరుమల.
6. P. వెంకట రమణాచార్యులు, విజయవాడ.
7. A. హయగ్రీవ రామచంద్రాచార్యులు, భట్లపెనుమర్రు.
8. Dr. వేదాంత విష్ణుభట్టాచార్యులు, తిరుపతి.
9. వాడపల్లి శేషావతారం, కరకుదురు.
10. A. ధన్వంతరి, తెనాలి.
11. T. రామాచార్యులు, తెనాలి.
12. D. రామకృష్ణమాచార్యులు, తెనాలి.
13. Dr. V. రామకృష్ణమాచార్యులు, విజయవాడ.
14. కీ॥ శే॥ A.Y. నరసింహాచార్యులు, విజయవాడ.
15. ఖండవల్లి హనుమచ్ఛేషాచార్యులు, కాకినాడ.
16. R. శ్రీనివాసాచార్యులు, కొవ్వూరు.
17. కీ॥ శే॥ R. B. రాఘవాచార్యులు, ఏలూరు.
18. P. రామకృష్ణమాచార్యులు, కుమ్మమూరు.

19. D. రంగాచార్యులు, స్వర్ణ.
20. Ch. B. R. K. ఆచార్యులు, కొత్తలంక.
21. P. వెంకట నరసింహాచార్య, గుంటూరు.
22. పెద్దింటి కేశవస్వామి, మండపాక.
23. D. కోదండ రామాచార్యులు, వణుకూరు.
24. A. శ్రీరామ చక్రవర్తి, పెదపూడి.
25. Dr. R. కృష్ణభార్గవ, కొడాలి.
26. G. కృష్ణమాచార్యులు, తిరుపతి.
27. కీ॥శే॥ నరహరి గోపాలాచార్యులు, తమ్మర.
28. Dr. M. రవి ప్రసాద్.
29. దీవి హనుమాచార్యులు, స్వర్ణ.
30. Dr. P. కేశవాచార్యులు, పొందూరు.
31. D. వేంకట్రామాచార్యులు, గుంటూరు.
32. ఉదయగిరి వేంకట శేషాచార్యులు, పురిణి.
33. దీవి రంగనాథాచార్యులు, వెల్దుర్తి.
34. టి. అళహనరసింహాచార్యులు.
35. బృందావనం రంగనాయకి, హుజూర్‌నగర్.
36. వి. గీతాకృష్ణ, విజయవాడ.
37. కాలనాథభట్ట వీరభద్రశాస్త్రి, విజయవాడ.
38. చక్రవర్తుల సుబ్బారావు, విజయవాడ.
39. గోవర్ధనం పార్థసారథి, కొవ్వూరు
40. D. హర్షవర్ధనాచార్యులు, గుంటూరు.
41. A. V. రఘునాథాచార్యులు, స్వర్ణ.
42. T. K. చూడామణి, విజయవాడ.
43. N. పార్థసారథి, హుస్నాబాద్
44. Dr. B. V. కృష్ణమాచార్యులు, హుజూర్‌నగర్
45. P. నరసింహాచార్య, ఒంగోలు.
46. జి. యన్. రంగాప్రసాద్, కోరుకొండ.
47. ఖండవల్లి వెంకటాచార్యులు, కాకినాడ.
48. పెదపూడి నారాయణరావు, పెదపాడు.
49. దీవి రామకృష్ణమాచార్యులు, పురుషోత్తపట్నం
50. నారాయణం రంగాచార్యులు, దుద్దుకూరు.
51. వేదాంతం శ్రీ రామాచార్యులు, పుయ్యూరు.
52. వి. కేశవాచార్యులు, భీమవరం.
53. అగ్నిహోత్రం శ్రీనివాసమూర్తి, కొడాలి.
54. P. శ్రీనివాసాచార్యులు, వావిళ్ళ.
55. D. అనంతాచార్యులు, హైదరాబాదు.
56. నారాయణం వెంకటాచార్యులు, ఒంగోలు.
57. నారాయణం వేంకటరామాచార్యులు, పాన్నూరు.
58. P.V.S.S.R. జగన్నాథాచార్యులు, ద్వారకా తిరుమల.
59. B. రంగనాథ దీక్షితులు, మంచిర్యాల.
60. అళహరి వెంకట శ్రీనివాసాచార్యులు, స్వర్ణ.
61. మురికపూడి నరసింహాచార్యులు, పెడన.
62. D. రామాచార్యులు, మద్రాసు.
63. P. వెంకట రంగాచార్యులు, మద్రాసు
64. V. N. చార్యులు, కేశవపురం.
65. శ్రీ G. ప్రభాకరాచార్యులు, తిరుమల
66. శ్రీ V. సత్య శ్రీనివాసయ్యంగార్, నరసరావుపేట.

వీరుగాక సంస్థాపరముగా వార్తలు గాని, ప్రభుత్వ ఉత్తరువుల కాపీలు గాని, అర్చకుల కవసరమైన ముఖ్య విషయములు గాని పంపిన ఈ దిగువ సంస్థలకు కృతజ్ఞతలు.

1. A. P. అర్చక కాంగ్రెస్, తెనాలి.
2. A. P. అర్చక సేవాసమితి, తెనాలి.
3. A. P. వైఖానస యూత్ ఫోరం, విజయవాడ, హైదరాబాదు, తెనాలి.
4. తెలంగాణా అర్చక సమాఖ్య, హైదరాబాదు.
5. ప్రకాశం జిల్లా అర్చక సంఘము, ఒంగోలు.
6. ప్రకాశం జిల్లా వైఖానస Employees Association, ఒంగోలు.
7. శ్రీ వైఖానస పరిషత్, రేపల్లె.
8. శ్రీ వైఖానస సంక్షేమ సమితి, పొన్నూరు.
9. తెనాలి తాలూకా వైఖానస సంఘం, తెనాలి.
10. శ్రీ వైఖానస మహామండలి, విజయవాడ.
11. శ్రీ వైఖానస సేవాసంఘం, వుయ్యూరు.
12. శ్రీ వైఖానస మహామండలి, మునిలీపట్టణం.
13. శ్రీ వైఖానస పరిషత్ యూత్, శృంగవృక్షం.
14. శ్రీ వైఖానస సంక్షేమ సేవా సంఘం, కాకినాడ.
15. తూర్పు గోదావరి జిల్లా అర్చక సంఘం, రాజమండ్రి.
16. A. P. వైఖానస మహామండలి, హైదరాబాదు.

6. పాఠకులు, విమర్శకులు.

పత్రిక అన్న తర్వాత రకరకాల సలహాలు, విమర్శలు, అభినందనలు వుంటాయి. శ్రద్ధతో చదువుచున్న పాఠకులకు, పత్రిక బాగుండాలనే ఆశయముతో సలహాలు పంపినవారికి, సద్విమర్శలు చేసి పత్రికయొక్క విలువలను పెంచినవారికి (చాలవరకు సలహాలు స్వీకరించి అమలు జేయబడినవి.), ఈర్ష్య, అసూయలతో విమర్శించి మాకు జ్ఞానోదయమును కల్గించినవారికి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొనుచున్నాము.

పైవారందరికీ మరియూ ఎవరిపేరైనా పొరబాటున మరచిపోయినచో వారికి విడివిడిగా **నూతన సంవత్సర శుభాకాంక్షలు** తెలుపుకొనుచున్నాము. వారందరికీ కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు, ఆయురారోగ్య ఐశ్వర్యములు కలుగవలెనని ప్రార్థించుచున్నాము.

1998 సంవత్సరములో చందాదారులు, పాఠకులు, వ్యాస రచయితలు పెరుగవలెనని ఆకాంక్షించుచున్నాము. వైఖానసులలో గల విజ్ఞానశక్తిని అందరికీ పంచి యివ్వవలెనని పండితులనూ, సంఘశక్తిని సేవా కార్యక్రమములకుపయోగించవలయునని యువకులనూ, ఆర్థిక స్తోమతలో కొంత సంఘ సేవకు వినియోగించవలెనని ధనికులనూ, భగవచ్ఛక్తి అందరికీ పంచిపెట్టుటలో శ్రద్ధాసక్తులు చూపవలెనని అర్చకులుగా యున్నవారినీ, ఈర్ష్యాసూయలు లేక సమన్వయముతో సమస్యలు పరిష్కరించవలయునని వివిధ సంఘాలవారిని ప్రార్థించుచున్నాము.

1999 సంవత్సరములో తిరిగి కలుసుకున్నపుడు యింక ఎన్నియో అభివృద్ధి కార్యక్రమాలు సగర్వంగా చెప్పుకొనేటట్లు అందరమూ కలసి పనిచేద్దాము. యిప్పుడున్న అర్చక సమస్యలు పరిష్కారమయి అందరూ సుఖంగా వుండాలని భగవంతుని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాము.

శ్రీ వైఖానస గ్రంథములు

- శ్రీమాన్ అత్తిలి గోపాలకృష్ణమూర్త్యయ్యగారు, నరసాపురం

(గతసంచిక తరువాయి)

4. ప్రకీర్ణాధికారము : పేరును బట్టియే యీ గ్రంథములోని విషయములు ఒక క్రమము, ఒక యంశము, అను నియమము లేక బహుముఖములుగా, బహు విధములుగా చెప్పబడినట్లు ద్యోతకమౌచున్నది. ఇందు 37 అధ్యాయములున్నవి. ఈ గ్రంథములో భృగుముని "బ్రహ్మయే విఖనసుడు"అను విషయమును వివరించుచు నిద్రాముద్రలో బ్రహ్మ వేదములను మరచిపోయినట్లు, నిద్రనుండి మేల్కొని మరల సృష్టి కార్యము చేయలేక విష్ణువును ధ్యానించి వేద భిక్షను కోరినట్లును మరచిన నిగమములను హృదయమున ఖననము చేసి మరల వానిని పొందగల్గినవాడు కావున "బ్రహ్మయే విఖనసుడుగా" "వైఖానసుడుగా" పేరుగాంచెననీ వర్ణింపబడెను.

ఈ గ్రంథములో వైఖానస పాంచరాత్ర పూజా విధానముల భేదము నిష్కర్ష చేయబడినది. భగవానునకు మూర్తులు నాలుగనీ అవి వరుసగా విష్ణువు, సదా విష్ణువు, మహా విష్ణువు, వ్యాపి నారాయణుడు అనీ, విష్ణ్వంశ పురుషుడు, మహా విష్ణ్వంశ సత్యుడు, సదా విష్ణ్వంశ అచ్యుతుడు, వ్యాపినారాయణాంశ అనిరుద్ధుడు - అనీ, ఈ చతుర్వ్యూహములు ధర్మార్థ కామమోక్షములకు ప్రతీకములనీ విశదీకరించబడినది. ప్రతిదినము యజ్ఞము చేసిన మహాఫలము - విష్ణ్వాలయ నిర్మాణముచే కల్గుననీ, దేవాలయ నిర్మాణము చేయుదునని సంకల్పము కలిగిన వ్యక్తికి, ఏడు జన్మలలో చేసిన పాపము ఎట్టిదైనను నశించుననీ, లక్షణ లక్షితమైన విగ్రహమును చేయించిననూ విష్ణులోక ప్రాప్తి కల్గుననీ చెప్పబడినది. "అర్చా ఽ ఽత్మన్యే వ సర్వేషా మధికారోనిరంకుశః " (అనగా అర్చామూర్తియందు అందరకు ఎదురులేని అధికారమున్నది) అని చెప్పిన యీ గ్రంథములో భృగుముని విశాల హృదయమును, లోకోద్ధరణదృష్టి సుస్పష్టముగా నున్నది. కృత త్రేతా ద్వాపర యుగములు మూడింటిలోను శ్రుతి స్మృతి విధానము చేతను, కలియుగమునందాగమ విధానము చేత దేవతలను పూజింపవలెననీ, యజ్ఞములు పాపౌ ఘక్షాళనము చేసి ఎట్లు సకలాభీష్టములను సిద్ధింపచేయునో అట్లే విష్ణ్వర్చనము కూడా చేయుననీ, ఏలయనగా విష్ణువు సర్వయజ్ఞ స్వరూపుడు కావున. అని వక్కాణించెను. విష్ణ్వాలయంలో దీపారాధనము చేసిన మానవుడు సదక్షిణాక యాగ ఫలితమును పొందుననీ, అట్లే ప్రదక్షిణ నమస్కారములు నిత్యము చేసినను పొందుననీ సృష్టీకరింపబడెను. ఉత్సవశబ్ద నిర్వచనము చెప్పబడుటయే గాక, ఉత్సవము ఉత్తమ యజ్ఞమనీ అశ్వమేధాది యాగములకంటె దేవోత్సవము మహా ఫలప్రదాయకమని పేర్కొనబడెను. మఱియు ప్రతిదినము. షట్కాలముల యందు (అనగా ఉషః ప్రాతస్సంగవ మధ్యాహ్న సాయం రాత్రుల యందు)

గాని లేదా - ప్రాతర్మధ్యాహ్న సాయంకాలములు మూడింటి యందు గాని దేవాలయములో అర్చన చేయవలెనని నిర్దేశింపబడినది. విష్ణ్వర్చన పరాయణులకు, విష్ణు ధ్యానాసక్తులకు కలి కల్మషములంటవు; వారిని కలి బాధింపదు. వారు విష్ణు తుల్యులగుట యిందులకు హేతువు. సాకారార్చనయే మిక్కలి శ్రేష్ఠమనీ, నిరాకారార్చన మనర్ధ దాయకమనీ, యిందు చెప్పబడినది. స్తుతి ధ్యాన - పూజల వలన, విష్ణుసాన్నిధ్యము ప్రాప్తించుననీ, ఘంటాపథముగా చెప్పబడినది. పూర్వోక్తములైన పూజా విధానములను విగ్రహముల స్థితిని ఎంతమాత్రము అతిక్రమించకయే పూర్వులాచరించిన సంప్రదాయమును బట్టియే అర్చనాదులు నిర్వర్తింప వలెనని యిం దుద్ఘోషించబడినది. అర్చకుడు రాజునకు, రాష్ట్రమునకు, ప్రతినిధి కావున నిశ్చల మనస్కుడై, లోపములు లేకుండ అర్చన చేయవలెననీ, ఎంత కష్టము కలిగినను అర్చన మానరాదనీ, అట్లు అర్చనము లోపించినచో అర్చకునకు దోషమనీ, ఈ గ్రంథము స్పష్టముగా చెప్పుచున్నది. అర్చకునకు జీవించుటకై ధనమును గాని, లేదా ఇతరములగు వస్తువులను గాని యిచ్చుటచే భగవానుడు సంతోషించును. లోభమోహ జ్ఞానాదులచే అర్చకునకు ధనమును జీతముగా ఇచ్చినవారు, పుచ్చుకొన్న అర్చకుడు నరకములో నాచంద్రార్కముగా వుందురు. అట్టి జీతము తీసుకొనిన అర్చకుడు "దేవలకుడు" అనబడి సర్వకర్మ బహిష్కృతుడగును. ఆలయ నిర్మాణమునకు ముందే అర్చకునకు భూమిని మాత్రమే దానము చేయవలెను. ప్రతిష్ఠయైన పిమ్మట ఎప్పుడో అర్చకునకు జీవిక కల్పించినచో ఆ పూజ "ఆసురా పూజ"యగును. తత్ఫలితము యజమానికి దక్కదు. మఱియు ఈ గ్రంథములో - దేవాలయమునకు వచ్చుచుండు భక్తులెట్లు ప్రవర్తింపవలెనో నిర్దేశింపబడినది. ఇందు ద్వావింశదపచారములను (ఇరువదిరెండు అపచారములు) పేర్కొని అందేదియు చేయరాదని భక్తుల కిందు హెచ్చరిక చేయబడినది. మఱియు అర్చకునకు వంశపారంపర్యకమైన అర్చనాధికారమును వ్యవస్థీకరింపబడినది. వైఖానస సూత్రము ప్రకారము నిషేకాది సంస్కారములు పొందినవారు, వేదవేత్త; కృత్య గ్రహణ సమర్థుడు, ధార్మికుడు, జ్ఞాని, సౌమ్యుడు, జితేంద్రియుడు, పరిశుద్ధుడు, విష్ణ్వారాధన తత్పరుడు, ఊహా ప్రాయము గల్గినవాడు, సంశయ విచ్ఛేది - యగు సజ్జనుడే అర్చకుడుగా ఉండదగునని నిర్దేశింపబడెను. అట్టి అర్చకుడు లేనిచో, అతని కొడుకుగాని, మనుమడు (పౌత్రుడు) గాని, ముని మనుమడు గాని, సోదరుని, శిష్యుని, ప్రశిష్యుని, గురువును, సద్బ్రహ్మచారిని, (కలసి చదువుకొనిన వానిని) ఒకరు లేకున్న వేరొకరిని క్రమము ననుసరించి అర్చకునిగా నియమించవలెను. వైఖానసులకు తప్ప ముద్రాధారణమెంత మాత్రము పనికిరాదని నిష్కర్ష చేయబడెను.

ఆలయాలు తొమ్మిది విధములుగా ఉండుననీ, వాని స్వరూపమును ఇట్లు ప్రకీర్ణాధికారములో వివరించబడినది. 1. ఉత్తమోత్తమము - 20 మంది అర్చకులు, 70 మంది సహాయకులు, 2. ఉత్తమ మధ్యమము - 16 మంది అర్చకులు, 64 మంది సహాయకులు, 3. ఉత్తమాధమము - 12 మంది అర్చకులు, 50 మంది సహాయకులు, 4. మధ్యమోత్తమము 8 మంది అర్చకులు, 40 మంది సహాయకులు, 5. మధ్యమ మధ్యమము - 6 మంది

అర్చకులు, 25 మంది సహాయకులు 6. మధ్యమాధమము - 4 గురు అర్చకులు, 16 మంది సహాయకులు, 7. అధమోత్తమము - ముగ్గురు అర్చకులు, 9 మంది సహాయకులు, 8. అధమ మధ్యమము - 2. అర్చకులు - 4 గురు సహాయకులు, 9. అధమాధమము - 1. అర్చకుడు, 2. సహాయకులు వుండవలెను. పరాచారకులుగా అన్య సూత్రీకులను నియమించవలసినచో ఆగమోక్త విధానముగా దీక్ష నొందిన వారిని (పాంచరాత్రులను) మాత్రమే ఎన్నిక చేయవలెను. అర్చనము అవిచ్ఛిన్నముగా సాగుటకై అర్చకునకు - అర్చనార్థము, కుటుంబార్థము భూమిని మాత్రమే యీయవలెను, ఆ భూమిపై ఏ విధమైన పన్ను విధింపరాదు. అట్లే అర్చకుని నివాసమును గూడ ఆలయమునకు దగ్గరలోనే నిర్మించి ఈయవలెను. అర్చకునికి ఎట్టి ఇబ్బంది లేకుండగా సుఖజీవనము సాగించునట్లు చూడవలెను. అర్చకుడు క్లేశమును పొందినచో భగవానుడు క్లేశమును పొందును, అర్చకుడు సంతుష్టుడైనచో దేవదేవుడు సంతుష్టుడగును. ఆలయము వృక్షము, తదగ్రము యజమానుడు, తన్మూలము అర్చకుడు. ఇది తెలిసికొని, మూలమును, వృక్షమును ధ్వంసము చేయరాదు అనగా అర్చకుని బాధింపరాదు. ఇదియే గాక ప్రకీర్ణాధికారములో "రాత్రీ వ్యఖ్యధాయతీ పురుత్రా" అను ప్రతీకముతో రాత్రి సూక్తము, అష్ట మంగళాలు, పంచాయుధాలు, కైశిక గానము (శ్రీకృష్ణదేవరాయలు "అముక్త మాల్యద" యందు "మాలదాసరి కథ"లో పేర్కొన్న "మంగళ కైశికగానము" ఇదియే) మహాంగోపాంగ ప్రత్యంగములు, పంచగవ్యాలు, ఆచార్య లక్షణము, అనాది వైష్ణవులు (అనగా విఖనో ఽనంత గరుడ విష్వక్సేన పితామహులు అయిదుగురు) పన్నిద్దరాళ్వారులు వివిధ గాయత్రులు, అండజాదులు (అనగా అండజముండజలోమజ చర్మజ వామజములు వరుసగా పక్షి, పించ కార్పాసశాల్మల్యాద్యా - వికా- సింహ వ్యాఘ్ర చర్మ పట్టవస్త్రాదికములు) ప్రాయశ్చిత్త భేధములు, కేశవాది చతుర్వింశతి నామములకు చతుర్థలములు, సహస్రధారా విధి, అవిర్భవ ప్రాదుర్భావ భేదములు, ధ్వజ భేదములు, త్రిమేఖలలు, వ్యాపక ద్రవ్యములు క్షీణ (కాడి) యుషి (మేడి) సప్త దశమణులు, రత్నత్రయము, వీనికి చతుర్నామములు, మధూచ్ఛిష్ట క్రియ, పదార్థ నామములు, పరివార దేవతలు (విష్వక్సేనాదులు 21 మంది) పంచవీరులు (వాసుదేవ - సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, సాంబులు) ఇట్టి విశేషము లసంఖ్యాకములుగా ప్రకీర్ణాధికాములో విస్తరించి చెప్పబడినది.

5. వాసాధికారము : ఇది యింతవరకు ముద్రింపబడలేదు. ప్రాచీన పండితులయొద్దను, కొందరు వైఖానసార్చకుల యిండ్లలోను వ్రాతప్రతులు (తాళపత్రములు గాని కాగితములు గాని) వుండిపోయినది. ఇందు 51 అధ్యాయములు వున్నవి. ఈ గ్రంథములో భృగువు బహు విశేషాంశములను జెప్పెను. ఎట్లనగా ప్రథమాధ్యాయము నుండి ఏకపంచా శాధ్యాయము వరకు 1. ఆచార్య లక్షణము, శిష్య లక్షణము, గ్రంథ సంఖ్య, 2. కర్షణము, 3. పుణ్యాహవిధి, ముహూర్త నిర్ణయము, విమాన నిర్మాణము, స్థంభ ప్రతిష్ట, శిలా సంగ్రహణము, ధ్రువబేర నిర్మాణము, వ్యూహక్రమము, పంచవిధి, పుణ్యాహవాచనము,

4, 5, 6 లలో అంకురార్పణ, పాలికా కుంభశరావాది నిర్ణయము, 7. రత్నన్యాసాధి విధి, అధివాసాధి విధి, ద్రవ్య సంగ్రహము, అష్ట మంగళాలు, స్రువాది పాత్ర లక్షణము, ఆజ్య లక్షణము, యాగశాలా ప్రకరణము, నయనోన్మీలనము, పంచగవ్యాధివాసము, క్షీర జలాధి వాసములు, అధివాస కాలము, అవతార ప్రతిష్ట, 8, 9 ఆఘారము, పంచాగ్ని ప్రణయనము, 10. కుంభధ్యానము, పంచశయ్యాధి వాసము, కుంభపూజ, 11. హౌత్రము, 12. సర్వదైవత్యము, సర్వ దేవార్చన, 13. చతురగ్నిహోమము, పారమాత్మికము, 14. అష్టాశీతి, 15. పీఠము, దక్షిణ, సుమూహూర్తము, బీజాక్షర లక్షణము, బీజాక్షరాధి దేవతలు, బీజాక్షర న్యాసము, 16. ప్రతిష్ఠా విధి, 17. దేవద్వయా వివాహము, 18 నుండి 22 వరకు మత్స్యాద్యవతార ప్రతిష్ట, 23. కృష్ణజయంతి చతుర్మూర్తి విధి 24. తార్క్ష్య విష్వక్సేనార్చనము, 25. అనంతార్చన ప్రతిష్ఠాంగ సముచ్ఛయము, 26. నిత్యార్చనా విధి, 27. రాజ విగ్రహోపచార విధి, లక్ష్యర్చన, భూదేవ్యర్చన, ద్వార దేవారాధనము, ఉపచార లక్షణము, 28. అర్చనాది దైవత గ్రాహ్య పుష్పములు, బలివిధి, 29. బలిబేరము, హవిః పాత్ర, నిష్కప్రమాణము, 30. సంధ్యా దీపపాత్ర, 31. న్యాసవిధి, ఆత్మ సంస్కారవిధి, 32. ఉత్సవ విధి, 33. పుష్పయాగము, 34. వసంతోత్సవము, 35. డోలోత్సవము, 36. స్నపనము, 37. నవ విధ స్నపనములు, 38. మంత్రాభిషేకము, 39. మధుస్నానము, 40. పవిత్రారోపణము, 41-42, అర్చన ప్రాశస్త్యము, 43, 44, పునర్వసూత్సవము, ఏకాహ్నికోత్సవము, 45. భూ పరీక్షాది ప్రాయశ్చిత్తము, 46. నిత్యపూజా ప్రాయశ్చిత్తము, 47. క్రియా విపర్యాసము, 48. బాలాలయ నిర్మాణము, 49. ధ్వనిష్కృతి, 50. ఉత్సవ నిష్కృతి, 51. ప్రాయశ్చిత్త విధానము - ఇట్లు బహు విషయ విశేషములు విపులముగా చెప్పబడినవి. వీనిలో అన్నియు, లేదా కొన్ని యంశములు తక్కిన భృగ్వాది సంహితలలో లేకపోలేదు. వాసాధికారములోని విశేషాలు చాలా గ్రంథములలో ఉదహరింపబడినవి. శ్రీనివాస దీక్షితేంద్రుడు, నృసింహ వాజపేయయాజి మున్నగు సూత్ర భాష్యకార వ్యాఖ్యాతలు తమ రచనలలో వాసాధికారమును చాలా సందర్భాలలో ప్రశంసించుచు, మిక్కిలి ఔన్నత్యమును గల్గించిరి. ఈ వాసాధికారముతో పాటు మానాధికారము, చిత్రాధికారము అనువానిలోని కొన్ని భాగాలను స్వీకరించి "ప్రతిష్ఠాను క్రమణిక" అను ప్రయోగ గ్రంథమును నల్లూరువారు (శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్ర గ్రంథమాల) 1979 లో ప్రకటించి మహోపకారము చేసిరి. "సంహితా రత్నాకరము" అను నిబంధ గ్రంథములో చాలా సారులు, చాలా చోట్ల వాసాధికారములోని విశేషా లెన్నింటినో స్వీకరించుట కానవచ్చును. మఱియు నీ గ్రంథములో కొలతలో (మానములు) అయిదు విధములుగా చెప్పబడెను. 1. మానము, 2. ప్రమానము, 3. ఉన్మానము, 4. లంబమానము, 5. ఉపమానము. అనియు వాని లక్షణములు వివరింపబడెను. భృగుకృత క్రియాధికారములో వీనిని నాల్గింటిని మాత్రమే పేర్కొనెను. తక్కిన గ్రంథములో లేని బీజాక్షర లక్షణము, బీజాక్షరాధి దేవతలు, బీజాక్షర న్యాసము అను విషయములు ఈ గ్రంథములో విశేషించి చెప్పబడినవి. మఱియు నీ గ్రంథములో - దశాంగధూప లక్షణము,

ఉపచార పర్యాయ వాచకములుగా భోగ, విగ్రహ శబ్దములు, అష్టావర్ణములు (శంఖ, చక్ర, గదా, పద్మ, ఖడ్గ, ముసల, ధను, ర్వనమాలికలు) పంచమహావాద్య శబ్దములు (గేయ, సుషిర తంత్రీ, ఘట, పాత్యములు) వేదాదులు ప్రత్యేకించి వివరింపబడినవి. ఇట్టివింకను వాసాధికారము నందు పొందుపరుపబడినవి.

6. "ఆత్రేయము" లేక "అత్రి సంహిత" లేదా "సమూర్తార్చనాధికరణము" : వికసనసముని శిష్యులలో అత్రి మహర్షి యొకడు. వికసనుని ఆజ్ఞను శిరసావహించి శ్రీనివాస క్షేత్రము నందుండి (ప్రకృతమిది - "తిరుమల" అని పిలువబడుచున్నది) భగవానుని (విష్ణువును) ఆరాధించుచు గ్రంథరచన సాగించెను. అత్రి మహర్షి తన గ్రంథములకు "తంత్రములు" అని నామకరణము గావించెను. (ఇవి "అధికరణములు"గా లోకములో వ్యవహరింపబడుచున్నవి) ఇవి నాల్గు 1. పూర్వ తంత్రము, 2. ఉత్తర తంత్రము, 3. ఆత్రేయ తంత్రము, 4. విష్ణు తంత్రము, వీనిలో ప్రస్తుతము "ఆత్రేయము" అను సంక్షిప్తనామము గల్గియున్న "సమూర్తార్చనాధికరణము" ఒక్కటి మాత్రమే వెలుగు చూచినది. (ఇది తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ ఇన్‌స్టిట్యూట్ వారిచే 1943 లో దేవనాగరలిపిలో ముద్రింపబడినది) బహుశః పైని పేర్కొన్న నాల్గింటిలో ఇదే ఆత్రేయ తంత్రమేమో ! అట్లుకాదు ఉత్తర తంత్రమేమో ! అని కొందఱు చెప్పుచున్నట్లుగా ఒక వాదము ఉన్నది. "తంత్రము" అనుటకంటె "అధికరణము" అనుటయే సమంజసమని కొందఱియూహ ! ఏలయనగా వీనిలో (అత్రి గ్రంథములలో) తంత్ర లక్షణములు కానరాకున్నవి. అవి (తంత్రములు) ఎట్లుండునో శబ్ద కల్పద్రుమము నందిట్లు సృష్టీకరింపబడినది. "సర్గశ్చ ప్రతి సర్గశ్చ, మంత్ర నిర్ణయంఏవచ ! దేవతానాంచ సంస్థానం, తీర్థానాం చైవ వర్ణనం॥ తథైవాశ్రమ ధర్మాశ్చ విప్రసంస్థానమే వచ। సంస్థానం చైవ భూతానాం, యంత్రాణాం చ్యై నిర్ణయం॥ ఉత్పత్తి ర్వివిధానం చ తరుణాం కల్ప సంజ్ఞితం। సంస్థానం జ్యోతిషాంచైవ పురాణాఖ్యాన మేవచ॥ కోశస్య కథనం చైవ వ్రతానాం పరిభాషణమ్। శౌచా శౌచ సమాఖ్యానం నరకాణాంచ వర్ణనమ్॥ హర చక్రస్యచ్యాఖ్యానం, స్త్రీ పుంసోశైపలక్షణమ్। రాజధర్మో, దానధర్మో, యుగధర్మస్తథైవచ॥ వ్యవహారః కథ్యణీచ తథాచార్యాత్మ వర్ణనం। ఇత్యాది లక్షణైర్యుక్తం తంత్రమిత్యభిధీయతే" (Ref : క్రియాధికారము, గ్రంథ పరిచయము - 14 వ, పుట. Ed. 1984 - T.T.D. నాగర లిపి) అను వచనములో చెప్పబడిన లక్షణములు లేకపోవుటచే దీనిని తంత్రములు అనుట సరిపడదు. అట్లే 'ఆగమము' అనుటయు సరికాదు. ఈ భగవచ్ఛాస్త్ర (శ్రీశాస్త్ర) సంహితలను "స్మృతులు" అనదగునని 'న్యాయ పరిశుద్ధి' యందు వేంకటనాథ వేదాంత దేశికులు వక్కాణించిరి. విషయము విషయాంతరము లోనికి వెళ్లకుండ ఇక్కడనే ఈ చర్చను ఆపివేసి ప్రకృత విషయమును వివరించుట కుపక్రమింతును. (సశేషము)

వేదాన్తము - శ్రీ వైఖానస శాస్త్రము

- శ్రీ వాడవల్లి శేషావతారం, కరకుదురు

శ్రీమన్నారాయణ చరణారవింద సంసేవకుడై నారాయణతత్వ చింతనాపరులై ఐహికాముష్మిక సాధక మునిపుంగవులై సృష్ట్యాదిగ నాచార్య పీఠముపై నధివసించి తాను తరించి అనుయాయులను తరింపజేయు నుత్కృష్ట సంస్కార విలసితులు వైఖానసులు.

"ఆత్మరతి ఆత్మక్రీడా వానేష బ్రహ్మవిదాం వరిష్ఠః" అని ఆత్మానందాను సంధాయులై ఆత్మను పరమాత్మతో నైక్యము చేయుటకై ఉపచార రూపక క్రీడా విశేషములయందు మునిగి దేలు నర్చక స్వాములై బ్రహ్మవేత్తలలో వరిష్ఠులైన మణిపూసలు వైఖానసులు. వైఖానసులు కేవలము స్వామి వారికి అర్చకత్వము చేయుటకే జనించిన అర్చక జాతివారు మాత్రమే కాదు. అర్చకత్వము వారి విధి నిర్వహణలలో నొకటి. సంఘమును తాత్విక చింతనతో ఆస్తిక్య బుద్ధితో సనాతన సంప్రదాయాను సంధాయిగా జేయుచు నుత్కృష్ట మార్గానుగామిగా చేయుటయే వారి పరమావధి. తాము భగవతత్వము నెఱిగి దాని నితరులచే గ్రహింపజేయు సంధాన కర్తలు వైఖానసులు.

ఇట్టి వైఖానసులు 'ప్రపత్తి మార్గానుయాయులే కాని వేదాన్తులు కారు'. అను నపప్రథలో జిక్కుకొని లౌకిక దృష్టిలో పేలవముగా చూడబడుచున్నారు. ఇది లౌకికుల భ్రమయే కాని వేరొండు కాదు. సంపూర్ణ ప్రపత్తి మార్గము నెఱిగిన వారీయభిప్రాయమునకు తావీయరు. వేదాన్తులు కూడా దాని నంగీకరింతురు.

వైఖానసుల కాద్యుడు విఖనస మహర్షి. ఈయన తమ సంతతి వారగు వైఖానసుల ప్రత్యేకతను నిరూపించుచు సంఘముననొక ప్రత్యేక స్థానమును కల్పించిరి. వీరి శిష్యులు భృగు, అత్రి, కశ్యప, మరీచులు అను ఋషి పుంగవులు. ఈ నల్గురును చాతుర్లక్ష ప్రమాణముగల గ్రంథములను వెలయించి వైఖానస ప్రతిభను నిల్పుచు భగవత్సాన్నిధ్యమును కలుగజేయుచు క్రమానుగతమైన మోక్షోపాయత్వము నందించి అలరారిరి. ఏతాదృశ విశిష్ట గుణ సమన్విత వైఖానసులు తత్వవేత్తలై 'వేదవిదాంవరాయ...' అన్నట్లు వేదవేత్తలలో శ్రేష్ఠుడగు శ్రీమన్నారాయణుని వేదాన్త ప్రబోధముతో దర్శింపజేసిరి.

తస్య భావః తత్వం. పరబ్రహ్మవాచ్యుడగు నారాయణుని భావమే తత్వము. 'తత్వం నారాయణః పరం' అను శ్రుతి కూడా దీనినే నిరూపించుచున్నది. ఈ నారాయణ తత్వమును గూర్చిన అవగాహనయే జ్ఞానము. దానినెఱిగిన వారే బ్రహ్మవేత్తలు. పరమాత్మ నెఱిగిన బ్రహ్మవేత్తలకు ఎఱుగ దగినవాడు 'జ్ఞేయుడు' శ్రీహరి. జీవాత్మ 'జ్ఞాత' అనుబడును. 'శ్రుతులు జ్ఞానమని చెప్పబడును' అని బ్రహ్మవాదులు చెప్పుదురు. పరమాత్మ 'నిష్కల, సకల' స్వభావములు కలవాడు.

నిష్కల స్వభావుడు : పరమాత్మకంటె ఇతరమైనది లేశమైనను లేదు. క్షీరేసర్పి స్తిలే తైలం పుష్పేగంధః ఫలేరసః। కాష్ఠేగ్ని రివాన్తః బహిశ్చతత్సర్వం వ్యాప్యాకాశోపమః' అని పాలలో

నేయి, నువ్వులలో నూనె, పూలలో వాసన, ఫలములలో రసము, కఱ్ఱలో నిప్పు ఉన్నట్లుగానే పరమాత్మ లోపలను వెలుపలను అంతట ఆకాశముతో పోల్చదగి వ్యాపించి యుండును. 'ఆకాశ శరీరం బ్రహ్మ' అని ప్రాణులలో నశరీరునకు వలె వ్యాపించి యుండును.

విశ్వమంతటను వ్యాపించు శీలము కలిగియుండుటచే శ్రీమన్నారాయణుడు, 'విష్ణుః' అని చెప్పబడినాడు. ఈ విష్ణునే బ్రహ్మవేత్తలు పలు విధములుగా చెప్పుచున్నారు. దృశ్యుడు, అదృశ్యుడు, అచ్ఛుడు, అమలుడు, నిత్యుడు, వికల్పుడు, నిర్వ్యంద్యుడు, నిర్వచనుడు, అతీంద్రియుడు, అనిర్దేశ్యుడు, సత్తు, అసత్తు అని చెప్పబడుచున్నాడు.

1. దృశ్యుడు : ఇంద్రియములకు, అందఱి బుద్ధికి కనబడువాడు.
2. అదృశ్యుడు : అందరి బుద్ధికిని, ఇంద్రియములకును చూడ శక్యము కానివాడు.
3. అచ్ఛుడు : ఎటువంటి మాలిన్యము లేని స్వచ్ఛమైన రూపము కలవాడు.
4. అమలుడు : ఎటువంటి దోషములు లేని తెల్లని రూపము కలవాడు.
5. నిత్యుడు : ఉత్పత్తి నాశములు లేక కాలత్రయములందును శాశ్వతముగా నుండువాడు.
6. వికల్పుడు : కోటి ద్వయాత్మక జ్ఞానము కలవాడు. తారతమ్యములు లేనివాడు.
7. నిర్వ్యంద్యుడు : సుఖ దుఃఖములు, శీతోష్ణములు, మున్నగు ద్వంద్వములు లేనివాడు.
8. నిర్వచనుడు : అర్థ వివరణచే చెప్పుటకు శక్యము కానివాడు.
9. అతీంద్రియుడు : శబ్దాదులు లేనందున ఇంద్రియములకు కనబడని వాడు.
10. అనిర్దేశ్యుడు : ఇది ఇట్టిదని నిరూపింప నలవికాని రూపములు కలవాడు.
11. సత్తు : నిత్యమైన పరమాత్మయైనవాడు.
12. అసత్తు : బ్రహ్మ కంటే అన్యమైన వాడు.

ఈ విధమైన విశిష్ట రూప సంపన్నుడగు పరమాత్మ 'విష్ణుడు' అను పేరుతో బరగి 'అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్యనారాయణస్థితః' అని సర్వవ్యాపి యగుచున్నాడు. ఉత్కృష్టస్థితికి కారణ భూతుడై విభిన్న నామ విశేషములతో నొప్పియున్నాడు.

పరంధామ, పరంజ్యోతి సర్వజ్ఞః సర్వశక్తిమయః సర్వాధారః సనాతనః జ్ఞాతృజ్ఞేయ, జ్ఞానవిహీనః, జ్ఞాన ఘనః, జాగ్రత్స్వప్న సుషుప్తి తుర్యావస్థానగో బహిః, ప్రజ్ఞః, ప్రజ్ఞావస్థః, స్థూల సూక్ష్మవిభాగేన వైశ్వానర తేజస్స్వరూపేణ భుంజానః। సర్వేషామాత్మగుహాయాం నిహితః।' అని కీర్తింపబడుచు భగవానుడు మూల ప్రకృతి యగుచున్నాడు.

1. పరంధామః : ఉత్కృష్టమగు వైకుంఠము స్థానముగా కలవాడు.
2. పరంజ్యోతిః : జ్యోతి స్వరూపుడు.
3. సర్వజ్ఞః : అన్నింటిని ఎఱిగిన వాడు.
4. సర్వశక్తిమయః : అని శక్తుల యందు నిండి యుండువాడు, అన్ని శక్తులు కలవాడు.

5. సర్వాధారః : అన్నింటికి ఆధారభూతమైన వాడు.

6. సనాతనః : బ్రహ్మాదులకంటె సనాతనుడైనవాడు.

7. జ్ఞాతృజ్ఞేయః : తెలిసికొనదగిన వారిచే తెలిసికొన బడినవాడు.

8. జ్ఞాన విహీనః : జ్ఞానము లేని భక్తులు కలవాడు.

9. జ్ఞాన ఘనః : జ్ఞానముచే గొప్పవాడు.

10. జాగ్రత్స్వప్న సుషుప్తి తుర్యావస్థానగో బహిః : మేలుకొని యుండుట, కలలుగాంచు అవస్థ, గాఢ నిద్రలోని అవస్థ, సమాధి అవస్థ, అను నాలుగు అవస్థల కంటె అతీతమైన అవస్థ కలవాడు.

11. ప్రజ్ఞః : సమర్థుడైన వాడును.

12. ప్రజ్ఞావస్థః : ప్రజ్ఞావస్థలో నుండువాడును.

13. స్థూల సూక్ష్మ విభాగేన వైశ్వానర తేజ స్వరూపేణ భుంజానః : స్థూల రూపము, సూక్ష్మ రూపము, అను విభాగములతో అగ్నిహోత్ర తేజస్వరూపముతో హోమద్రవ్యమును స్వీకరించువాడు.

14. సర్వేషా మాత్మాగుహాయాం నిహితః: ప్రాణులన్నింటి యాత్మలలో ఉంచబడినవాడు.

అను శ్రుతి వచనానుసారము హృదయ కమలము లోపల ఆకాశము నుండి పొందబడిన వైశ్వానర శిఖలో త్రిగుణాత్మకుడైన 'విష్ణువు' అను పరమాత్మ ఉండును. 'తస్యా శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః" అశిఖ యొక్క మధ్యన పరమాత్మ ఉండును. 'సబ్రహ్మ సశివ సహరిశ్చేంద్ర సోక్షరః పరమః స్వరాట్' అని అతడే బ్రహ్మ, శివుడు, హరి, ఇంద్రుడు, అక్షరుడు, పరమ స్వరాట్టు అని కీర్తింపబడును. ఈ విధముగా పరమాత్మ నిష్కల స్వభావుడు అగుచున్నాడు. *(సశేషం)*

సవరణ

1. 1997 డిశంబరు నెల శ్రీ వైఖానస పత్రిక టైటిల్ పేజీలో వేసిన ఫోటోలో ఎడమ నుండి శ్రీ మేడసాని మోహన్‌గారి ప్రక్కన వున్నవారు శ్రీ నారాయణం వెంకట రామాచార్యులుగారు, పొన్నూరు అని వేయుట మరిచినాము.

2. అదే సంచికలో తిథులు క్యాలెండరు ఆగస్టు నెల పండుగలలో శ్రీ విఖనసాచార్య అవతరణోత్సవము ఆగస్టు 8వ తేదీకి బదులుగా 29వ తేదీన పడినది. సవరించుకోవలెను.

3. అదే సంచికలో టైటిల్ నాలుగవ పేజీలో 1998వ సంవత్సరమున ఆచార్య తిరునక్షత్రములు శీర్షిక క్రింద ది. 29-8-1998 శ్రీ విఖనసాచార్య అవతరణోత్సవము అని పడినది. దానిని 8-8-1998అని సవరించుకోవలెను.

జరిగిన పొరబాటులకు చింతించుచున్నాము.

- సంపాదకవర్గము

ఓం నమో విష్ణవే

డాక్టర్ వేదాంతం సత్యశ్రీనివాస అయ్యంగార్, M.A. (San), M.A. (Tel), Ph.D.,

'అస్య జానంతో నామ చిద్విక్తన మహస్తే విష్ణో సుమతిం భజామహే' ఈ ఋగ్వేద మంత్రము విష్ణునామ సంకీర్తన సకలార్థ సాధకమని తెలుపుతున్నది. అందుచేతనే వేదమున మహర్షులచే పఠింపబడి, ఋషులచే గానం చేయబడిన అత్యుత్తమములైన ఫలముల నొసంగిన 'విష్ణు' గౌణ నామముల వేయింటిని, వ్యాసభగవానుడు లోకానుగ్రహ కాంక్షియై ఏర్చికూర్చి 'విష్ణు మహామంత్ర' స్తోత్రమును, మహా భారతమున మనకందించెను. పువ్వు పువ్వున సూక్ష్మముగ యున్న పుష్ప సారమైన తేనెను తేనెటీగ తేనె తుట్టెలో చేర్చినవిధముగా వ్యాస మహర్షి చేసిన ఈ ప్రయత్నము మానవ సౌభాగ్యమునకే కదా ! ఇందు ఒక్కొక్క నామము జీవునకు అవధులులేని ఆనందమును అంతమెఱుగని ఐశ్వర్యమును చేకూర్చటయేగాక మోక్షసామ్రాజ్యాభిషిక్తుని చేయుననుట అతిశయోక్తి కాదు. ఇక ఈ వేయి నామముల విష్ణు మహామంత్ర స్తోత్రమహిమ తెలుపుట మనకే కాదు సహర్షిర్విడైన ఆదిశేషునకు కూడ వలను పడదనుట అతిశయోక్తి కాదు. కనుకనే శంకరాచార్యులవారు భజగోవింద స్తోత్రమందు' **'గేయం గీతానామ సహస్రం. ధ్యేయం శ్రీహరి రూప మజస్రమ్'** అని భగవద్గీత విష్ణునామ సహస్రముల గానము, నిరంతరం విష్ణు స్వరూపధ్యానము నిత్య విధిగ విధించెను. సమస్త శాస్త్రములను శోధించి, సమీక్షించి నిగ్గుతేల్చి నారాయణ ధ్యానమే జీవునకు హితమని లింగ పురాణము ఉద్ఘోషించెను.

మఱి భగవద్గీత - విష్ణు సహస్రనామస్తోత్రము రెండును మహాభారతమునందలివియే. ఆ భగవద్గీతను సాక్షాత్ భగద్విభవస్వరూపుడైన శ్రీకృష్ణుడు అర్జునునకు ఉపదేశించి నివృత్తి కర్మజ్ఞానముతో కర్తవ్యోన్ముఖుని చేసెను. నివృత్తి కర్మయనగా కర్మఫలమును భగవదర్పణ చేయుచూ కర్మను ఆచరించుట. దీనినే సాత్విక త్యాగమని శ్రీవైఖానసాగమము 'ఓం' భగవతో బలేన ... " అను మంత్రము ద్వారా ఉపదేశించుచున్నది. మఱి ఈ విష్ణు సహస్రనామ స్తోత్రము భగవంతుని సమక్షమున ఆయన ఆదేశముతో అనుగ్రహముతో పరమ భాగవతోత్తముడైన భీష్మాచార్యుల వారిచే యుద్ధిష్ఠిరునకు ఉపదేశింపబడెను.

స్తోత్రోద్దేశము

పంచమవేదముగ ప్రసిద్ధి నొందిన, శ్రీమహాభారతమునందలి అను శాసనిక పర్వమున ఈ స్తోత్రరాజము ప్రకాశించుచున్నది. భారత మహాసంగ్రామమున విజయము నొందిన యుధిష్ఠిరుడు మన శ్శాంతికై కృష్ణపరమాత్మను ప్రార్థించెను. శ్రీకృష్ణుడు యుధిష్ఠిరుని పరమ భాగవతోత్తముడైన, జ్ఞానియైన, ధర్మవేత్తలలో శ్రేష్ఠుడైన భీష్మాచార్యుని చెంతకు చేర్చెను. భీష్మ పితామహునిద్వారా రాజనీతి, మోక్ష ధర్మములనెన్నింటినో ధర్మరాజు శ్రద్ధగా వినెను. కాని యాతని కలత తీరలేదు, ఆరు ప్రశ్నలను వరుసగ అడిగెను.

1) లోకమంతటికి అనన్యమైన దైవమేది ?

2) అందఱు చేరవలసిన చోటు ఏది ?

3) ఎవరిని స్తుతించి మానవుడు శుభమును పొందును ?

4) ఎవరిని అర్చించి మానవుడు శుభమును పొందును ?

5) సర్వ ధర్మములలో ఉత్తమమైన ధర్మమేది ?

6) దేనిని జపించి జీవుడు జనన మరణ సంసార బంధము నుండి ముక్తుడగును ?

ఈ ఆరు ప్రశ్నలకు సమాధానముగ భీష్మాచార్యులచే ఉద్బోధింపబడినదియే శ్రీవిష్ణు సహస్రనామస్తోత్రము. 1) విష్ణువేపరదైవము, 2) అతడే అందఱికి పరాయణము. (చేరవలసిన స్థానము) 3 & 4 విష్ణువును సహస్రనామములతో ధ్యానించి స్తుతించి నమస్కరించి, పూజించి, మనసును మాటను దేహమును - డెందమును పవిత్ర మొనర్చుకొని జీవుడు సమస్త శుభములను పొందును. 5) ఉత్తమోత్తమమైన ధర్మ మిదియే. 6) విష్ణు సహస్రనామ జపాసక్తుడైన మానవుడు జన్మ మృత్యు జరా వ్యాధి భయములను వీడి సర్వపాప విశుద్ధుడై సనాతన పరబ్రహ్మమును పొందును. అని 5 ప్రశ్నలకు ఉపోద్ఘాతమున సమాధాన మొసగి ఫలరూపమైన ఆరవ ప్రశ్నకు, ఫల శ్రుతిలో ప్రత్యుత్తర మిచ్చెను. శ్రద్ధా భక్తితో విష్ణుసహస్రనామ స్తోత్రమును చదువుట, అర్థము చేసుకొనుట ధ్యానించుట ద్వారా మనుజుడు సంసార బంధవాసనలను వీడి చిత్త శుద్ధిని, జ్ఞానమును పొంది సంసారబంధముక్తుడగును. సంసార బంధవాసనల నుండి విడివడుటయే మోక్షమని శ్రీవైఖానస భగవచ్ఛాస్త్రవచనము. ఇయ్యది భీష్మాచార్య ఉపదేశము - వ్యాసానుగృహీతము - శ్రీ కృష్ణసమ్మతము.

ఆచార్య వైశిష్ట్యము : ఈ సందర్భమును విచారించగ తత్త్వజ్ఞానియైన ఆచార్యునిచే ఉపదేశింపబడిన మంత్రము సమస్త శుభములకు హేతువని, పరాత్పరుని పరిపూర్ణాను గ్రహమునకు మూలమని తెలియుచున్నది. జ్ఞానోపదేశమును గురు శిష్య మార్గమున పొంది జీవుడు పరమపదమును జేరునని వైఖానస భగవచ్ఛాస్త్ర ప్రవర్తకులలో యొక్కడైన మరీచి మహర్షి తన జ్ఞానకాండమున పలికెను. మఱి అట్టి జ్ఞానియైన ఆచార్యుని పొందుటకు మానవునికి కావలసిన కొన్ని ప్రధాన లక్షణములను శాస్త్రములు ఇలా చెప్పు చున్నవి. "1. భగవంతుని యందు పరిపూర్ణ విశ్వాసము, 2) పురాకృత పుణ్యవిశేషము, 3) విష్ణుకటాక్షము 4) భూతదయ, 5) సాత్వికులైన సజ్జనులతో సహవాసము, 6) సంభాషణ అను ఈ ఆరును మానవునకు సదాచార్య సాంగత్యమును కలిగించును అని, ఎవనికి దైవమన్న మిక్కుటమైన భక్తి కలదో అటులనే గురువు నందును కలదో అట్టి మహాత్మునకు సమస్త సంపదలు చేకూరును సర్వ శాస్త్రార్థములు స్ఫురించునని శ్వేతాశ్వతరోపనిషత్ నుడువు చున్నది. అనంత శుభములకొఱకు గురుభక్తిని పొందవలెను. గురువే సాక్షాత్ శ్రీహరి వేరొకరు కాదని వేదము పలుకు చున్నదని బ్రహ్మ విద్యోపనిషత్ ఉపదేశించుచున్నది. పాపిష్ఠుడు పుణ్యాత్ముడు కూడా ఆచార్యానుగ్రహము పొందుట ద్వారా ముక్తుడగుననునది వృద్ధ సమ్మతము. పరమాత్మయే ఆచార్యరూపమున అనుగ్రహించునని సూత్ర భాష్యమున శంకరాచార్యులవారు **'తస్మా ద్గ్రు హ్మైవాచార్య రూపేణావతిష్ఠతే'** అను వ్యాసస్మృతి వచనమును ఉటంకించెను. **ఆచార్యవాన్ పురుషోవేద** అను శ్రుతివచనము కూడ సదాచార్యాను గృహీతము, సర్వసమ్మతము, పరమపురుష ప్రాపకమని తెలుపుచున్నది. కనుకనే యుధిష్ఠిరుని శ్రీకృష్ణుడు భీష్మాచార్యుని చెంతకు చేర్చి ఈ మంత్ర గ్రామమహాస్తోత్రమును ఉపదేశింపజేసెను. ఇయ్యది భక్తవత్సలుడైన భగవంతుని దివ్యవిలాసము. భగవదను గ్రహమునకు భగవంతుడు చూపిన సన్మార్గ సందేశము. ఆదేశము కూడా. పరమకారుణికుడైన పరమాత్మసన్నిధిలో తత్త్వదర్శియైన ఆచార్యుని,

శరణాగతుడైన శిష్యుడు చేరిన వైనమిది. కాదు యోగ్యులైన గురు శిష్యులను భగవంతుడు ఒకచో చేర్చిన దృశ్యమిది. ఇట్లు స్వామి - గురు - శిష్య దివ్య సమాగమ సమాహారమే విష్ణు సహస్రనామ స్తోత్ర ప్రాదుర్భావ సన్నివేశము.

ఈ విష్ణుసహస్రనామ స్తోత్రమున 142 శ్లోకములు కలవు. అందు మొదటి 13 ఉపోద్ఘాత రూపములు. 107 శ్లోకములు విష్ణు గౌణ నామములను వేయింటిని తెలుపు చున్నది. చివరి 22 శ్లోకములు ఫల శ్రుతి ప్రాయములు. వీనికి ముందు వెనుకల సంప్రదాయ నిర్దిష్టములైన పూర్వాచార్యోపదిష్టములైన శ్లోకములు అనుసంధానములై లోకవ్యవహారమున యున్నవి.

విష్ణు ప్రాశస్త్యము : స్తోత్రమున మొదటి నామము 'విశ్వం' అని చివరి నామము 'సర్వ ప్రహరణాయుధ:' అని యుండగ నామాద్యంతయోరన్యతరో వ్యవహార: అను లోకన్యాయమను సరించి 'విశ్వ' నామస్తోత్రమనియో 'సర్వ ప్రహరణాయుధ' స్తోత్రమనియో వ్యవహరించవలసి యుండగ భీష్ముడు **విష్ణోర్నామసహస్రంమే** 12 అని "ఇమంస్తవం భగవతో విష్ణోర్వ్యాసేన కీర్తితమ్" వి.స. 141. అనియూ ఇయ్యది విష్ణు సహస్రనామస్తోత్రమని చెప్పుటయే కాక, ఇందలి వేయిగౌణ నామముల చే ప్రతిపాదింపబడిన పరమాత్మను 'విష్ణు' శబ్దముచే నిర్దేశించెను. ఇందులకు కారణమేమి ? వ్యాసాను గృహీతమైన, భీష్మ బోధకమైన శ్రీకృష్ణ సమ్మతమైన ఈ స్తోత్రము "విష్ణునామసహస్ర' 'స్తోత్రముగ తెలుపుటకు కారణము కలదు. 'విష్ణు' శబ్దమునకు అంతటను వ్యాపించి యున్నవాడని, మరియు అందరి యందు ప్రవేశించియున్నవాడనియు అర్థము కలదు. పరాత్పరుడైన విష్ణువు సకలస్వరూపమున సాకారుడై చరాచర జగత్తు వెలుపల లోపల వ్యాపించి ప్రవేశించి, వ్యక్తావ్యక్తముగ తానే జగముగ, జగమే తానుగ యున్నవాడని భావము. అందువలననే 'ఓం నమోవిష్ణవే' అనెడు షడక్షరీ మంత్రము వ్యాపకమంత్రముగ ఆగమశాస్త్ర వేత్తలు చెప్పుచున్నారు. తదితర నామములు గౌణమని భీష్మాచార్యవచనము. అనగా ఈ నామములు అవ్యాపకములని భావన. ఎందుకనగ అవి ఆయా గుణముల వరకే పరిమితములు. ఎట్లనగ 'శ్రీనివాస:' అను నామము స్వామి 'లక్ష్మీవాసుడను గుణమును మాత్రమే తెలుపుచున్నది. భగవంతుని పరిపూర్ణతత్త్వమును తెలుపలేని ఇట్టినామములు అవ్యాపక నామములని శాస్త్రనిర్దేశము. విష్ణుశబ్దము స్వామి యొక్క అనంత గుణశక్తి మత్వమును తెలుపుటయేగాక స్వామి యొక్క సకల-నిష్కలతత్త్వమును, సాకారనిరాకారత్వములను, సగుణ - నిర్గుణత్వములను వివరించుచున్నది. ఇట్లు అనంతార్థవిస్తృతమైన విష్ణు శబ్దము వ్యాపకమైనదిగ తెలియుచున్నది. ఇయ్యది ఆగమశాస్త్ర సమ్మతము కూడ. విష్ణుతత్త్వ ప్రతిపాదికములైన ఆగమశాస్త్రములు రెండు కలవు. అవి వైఖానస - పాంచరాత్రములు. భగవత్తత్త్వమును పర-వ్యూహ-విభవ - అంతర్యామి - అర్చారూపములుగ తెలుపుచున్న ఈ ఆగమశాస్త్రములు సకల- నిష్కలాత్మకమైన పరతత్త్వము 'విష్ణు'వని ప్రతిపాదించుచున్నవి. ఆ విష్ణువు యొక్క చతుర్వ్యూహములను పురుష-సత్య-అచ్యుత-అనిరుద్ధులుగ వైఖానసాగమము ప్రతిపాదించుచుండగ, వాసుదేవ - సంకర్షణ, ప్రద్యుమ్న - అనిరుద్ధులుగ పాంచరాత్రాగమము తెలియజేయుచున్నది. పరతత్త్వమైన విష్ణువు యొక్క.

చతుర్మూర్తులు విష్ణు	మహావిష్ణు	సదావిష్ణు	వ్యాపినారాయణులు
వీర చతురంశలు పురుష	సత్య	అచ్యుత	అనిరుద్ధులు

చతురాత్మలు	పురుషాత్మక	సత్యాత్మక	శ్రీపతి	సర్వసంహారాత్మలు
చతుర్భావములు	ధర్మమయ	సర్వతేజోమయ	ఐశ్వర్యమయ	మహావైరాగ్యమయములు
చతుర్భుజములు	ధర్మ	జ్ఞాన	ఐశ్వర్య	వైరాగ్యములు
చతుర్బాహువులు	ధర్మ	అర్థ	కామ	మోక్షములు
చతుర్దంష్టలు	జాగ్రత్	స్వప్న	సుషుప్తి	తుర్యఅవస్థలు
చతురశ్రములు	సాలోక్య	సామీప్య	సారూప్య	సాయుజ్యములు
చతర్గతులు	ఆమోద	ప్రమోద	సంమోద	వైకుంఠలోకములు

ఇచ్చట అశ్రములనగ ఫలములు. ఇట్టి ఆగమతత్వరహస్యములనెరిగిన మహాజ్ఞాని కనుకనే భీష్మాచార్యులవారు ఫలశ్రుతియందు **'ఏకోవిష్ణుర్మహద్భూత'** వి.స 140 అని విష్ణు పరత్వమును ఉగ్గడించెను. దేవతలందఱిలో చిన్నవాడు అగ్ని, పరమోన్నతుడు విష్ణువు, తదితర దేవతలందఱు వీరినడిమివారేయని ఐతరేయ బ్రాహ్మణము నుడువుచున్నది. దేవతలయందు జ్యేష్ఠుడు - కనిష్ఠుడు అన్నవిచారణ వారి ప్రభావాతిశయము ననుసరించియే చెప్పబడునని విష్ణుపురాణం పలుకుచున్నది. వైఖానస భగవచ్ఛాస్త్ర ప్రవక్త, కల్పసూత్ర కర్త, పారమాత్మికోపనిషద్ ద్రష్ట విష్ణుమాననపుత్రుడైన విఖనోముని తన భగచ్ఛాస్త్రమున ఉగ్గడించిన పారమాత్మికోపనిషద్ - పరమపురాణుడు, సర్వలోకాతిశయ ప్రభావుడు, అజేయుడు అభవుడు (పుట్టుకలేనివాడు) జితాత్ముడు, సర్వజగదధిపతి విష్ణువని పల్కుచూ, మోక్షప్రాప్తికై అట్టి విష్ణువునకు నమస్కారము సమర్పించుచున్నది. ఈ విధముగ వేదప్రతిపాద్యమైన విష్ణు పరత్వమెఱిగిన భీష్ముడు తాను ఉపదేశించుచున్న వేయినామములు వ్యాపకుడైన విష్ణువును సకల-సగుణ-సాకారముగ ఆయాఋషులు ధ్యానించి తరించినవిగా చెప్పెను. 2,259, 663 నామములు మూడును 'విష్ణు' వని పరమాత్మను 1. విశ్వమందు ప్రవేశించి యుండుట, 2) విశ్వమంతట వ్యాపించి యుండుట, 3) విక్రముడై (వామానావతారమున) విశ్వమంతయు నిండుట యను ఆయా పరిమితార్థములందే క్రమముగ నిర్దేశింపబడియున్నవి. అనగా మంత్ర ధ్యాతలైన ఋషులు యొక్కొక్కరు విష్ణు శబ్దమును ఆయాపరిమితార్థ యుక్తములైన గుణములతోనే దర్శించి తరించిరి. కనుకనే నామనహస్రమందు 'విష్ణు' శబ్దము మూడుమాఱులును గౌణముగ వ్యవహరింప బడినదియేగాని, ఉపోద్ఘాత ఫలశ్రుతులలో భీష్ముడు ప్రయోగించిన విష్ణు శబ్దమువలె వ్యాపకములుకావు. ఇట్టి అవ్యాపకములైన ఆయా గుణములచే జీవునికి ఆనందానుభూతిని కలిగించి వ్యాపకుడైన విష్ణుసాయుజ్యమును గౌణనామములు కలిగించుచున్నవి. కనుకనే భగవత్ప్రాప్తియందు అవ్యాపకనామములు సద్వారకములని, వ్యాపకనామము అద్వారకమని శాస్త్రములు చెప్పుచున్నవి. అంటే సద్వారకములు - తలుపులు తెరచి ఇంటిలో ప్రవేశించుట వంటిది. అద్వారకము తలుపులు లేని ఇంటిలో నిరాఘాటముగ ప్రవేశించుట వంటిదని భావము. జీవుని సంస్కార విశేషము ననుసరించి భగవంతుడే తనను చేరు మార్గమును ఆచార్యుని ద్వారా వుపదేశించును. విశ్వత్త్వమెరిగిన భీష్ముడు ఈస్తోత్రమునందలి వేయినామములను, భగవత్ప్రాప్తి మార్గములనియు, వీనిచే నిర్దేశింపబడిన పరతత్త్వము 'విష్ణు' వని తెలుపుటకే ఈస్తోత్రమును విష్ణునామ సహస్రముగ ధర్మరాజునకు ఉద్బోధించెను. **(సశేషము)**

శ్రీవిఖనసాచార్య స్నపనకట్యమ్

పీఠిక

శ్రీవిఖనసాచార్య స్నపన కట్యము అరవము, సంస్కృత భాషలలో యున్నది. దీనిని తమిళనాడులో ఆచరించుచున్నారు. శ్రీస్వామి వారికి స్నపనము చేయుటకు ముందు వారికి శయ్యాసనమేర్పఱచి పాద్యాది ఉపచారములు సలిపి, శ్రీ స్వామివారిని స్నానము చేయుటకు రమ్మని ప్రార్థించుటయే ఈ కట్యము పఠించుట. దీనిని పఠించి తరువాత స్నపన తిరుమంజనము జరిపింతురు. అదేవిధముగా తిరుమంజనము చేయునప్పుడు చందనకాపు అయిన తర్వాత చన్దనక్కాప్పు కట్టియమ్ పఠించి అభిషేకము చేయుదురు.

యీ స్నపన కట్యమ్, చన్దనక్కాప్పు కట్టియమ్ అనునవి ఏ స్వామి కా స్వామికి వేర్వేరుగా శ్రీ వేంకటేశ్వర, శ్రీరామ, శ్రీకృష్ణులు వగైరాలకు కలవు. ప్రస్తుతము శ్రీ విఖనసాచార్యుల వారిది పత్రిక ద్వారా అందించుచున్నాము.

దీనిని కీ॥ శే॥ దీవి నరసింహాచార్యులు, అవనిగడ్డవారి లైబ్రరీనుంచి సేకరించి జిరాక్సీతీసి యిచ్చిన చిరంజీవి రొంపిచర్ల శ్రీనివాస్, హైద్రాబాదు వారికిన్నీ, దానిని సేకరించి పంపిన శ్రీ S. రాధాకృష్ణమాచార్యులుగారు, శ్రీవైఖాననమహా మండలి హైదరాబాదు వారికిన్నీ మాకృతజ్ఞతలు.

- దీవి విఖనసాచార్యులు, సంపాదకుడు.

శ్రీనివాస పరబ్రహ్మణే నమః శ్రీమద్విఖనస మహాగురవేనమః

శ్రీవిఖనసాచార్య స్నపన కట్యమ్

నాయిన్దేన్ - నాయిన్దేన్

శ్రీర్మా యోగప్రభాసీనో మన్త్రవేత్తా త్రిలోకధృత్ !

శ్రావణే శ్రవణేశుక్లే సమ్భవోగర్భవైష్ణవః ॥ ౧ ॥ సమారాధన దీక్షోవాస్థాపకోస్థా నికోర్చకః ॥ ఆచార్య స్త్రిజగజ్జేతా జగన్నాథో జనార్దనః । శతకోటి సహస్రాంశుతేజోవా న్దివ్య విగ్రహః ॥ ౩ ॥ విజయాభవ విజ్ఞానఘనో 2 సి విఖనోమునె । నిపుణోనిపుణో విశ్వగుప్తై దోషానుదర్శనె ॥ ౪ ॥ విజ్ఞప్తిం విగతాశఙ్క వివృతామ్మెనుమోదయ । ప్రభాకరాఙ్గ సేవార్థ కర్పూర తనుదీపికామ్ ॥౫॥ జయజయ జగద్ధితావతార వైభవ ॥ ౬ ॥ అనాదినిధనానంత చిదచిదీశ్వర సంభవ ॥ ౭ ॥

జయజయ విజయీభవ విజయీభవ విభునో మునివరేణ్య విజయీభవ ! వివిధవిషయ దురిత నిచయ పరిచయ దుర్గత చేతన శరణ్య ॥ ౯ ॥

జయజయ విజయీభవ పూర్వత్తిల్, "వైకుణ్ఠేతు పరేలోకే శ్రియాసార్ధం జగత్పతిః యెన్గిరపడియె, శ్రీపరవాసుదేవన్ మధ్యమలోక జీవశ్రేయ శ్చికీర్షయాలే, తత్రార్షభావ మాజహ్రె, యెన్గిరపడియె, అవతరణావసరత్తిల్, పరాశర పారాశర్య ప్రముఖ పారావారతత్వవేత్తృకళుక్కుళ్ "భవ తామేకో 2 స్తుమత్పూజకః, యెన్గిరపడియె, స్వసమారాధన అధ్వర్య దురంధరరాహ దేవరీరై నేమిత్తరుళినారన్నో జయ జయవిజయీభవ ॥ ౧౦ ॥

సాక్షా దఖిలాణ్డకోటి బ్రహ్మాణ్డ నాయకారాధన పటుచటులసంభ్రమ శీలంన్గళాయ్ స్వాశ్రితచేతన వర్గంగళుక్కు వివిధవేదవేదా న్తజ్ఞాన భక్తివైరాగ్య వదాన్యన్గళాయ్ తక్ష ణోన్మీలిత సరోజ సదృక్షన్గళాయ్ ప్రపుల్ల పద్మాసన పరికర్మ భూతజ్ఞళాన తిరువడికళుమ్ ॥ ౧౧ ॥

అశేష భగవద్విముఖ జీవజాతన్న ళుక్కు భగవదాభిముఖ్యం పిరప్పిత్తు అతిల్నిన్రుం నిర్గళనంవారాదె జజ్ఞాసంవర్ణ ముద్దిరై యాలె అర్గళ ప్పుడుత్తువదుపోల్, తిరణ్ము శురుణ్ము దృఢతరజ్గళాయ్ విళజ్ముకిన్ర జజ్ఞాయుగళముమ్ ॥ ౧౨ ॥

అనన్తపరభక్తి పరిజ్ఞాన పరమభక్తి పయోధిపర్యన్త దిదృ క్షానిర్మిత సేతు పథమ్మోల్ విళఙ్గుకిన్ర కమనీయకటిసూత్ర శోభయమ్ ॥ ౧౩ ॥ నిరన్తర పరమప్రాపరిభ్రమ త్తరజ్గ విశృఙ్ఖల వయోనిధి పోతకంపోల్ అతిగంభీర మనోహరమాన ధవళ దుకూలద్వయ పరివేష్టితరాయుమ్ ॥ ౧౪ ॥ నిరవధిక నిత్యకల్యాణ గుణాకరనాయ్, ఉభయవిభూతి సామ్రాజ్య సంరాడ్రూపి యాయ్, శ్వేతర సమస్త జగజ్జననీ నిత్యనివాస నిర్వాణ నిర్వ్యతనాన సర్వేశ్వరనుక్కు నిరతిశయ భోగస్థానమాహవిళఙ్గుకిన్ర హృదయకమల ప్రభావ ప్రదర్శనమాన ఆనర్ఘ్య దివ్యరత్న దీపాభరణ విచిత్రవిశాల వక్షస్థళ త్తినకుమ్ ॥ ౧౫ ॥ అవ్వ అనర్ఘ్య గుక్కు ఓర్కణ్ చొల్ వారాదపడిక్కి ప్రతీకార ప్రతి ష్టై, యు[illegible]బడియాన మన్త్ర సూత్ర మణిసంస్థీవనీ రూపయజ్ఞ సూత్రానుసూత్ర తులశీమణిమాలాలంకృత రాయుమ్ ॥ ౧౬ ॥

సకృదేవ ప్రపన్నాయతవాస్మి యెన్గిర భగవత్సఙ్కల్ప నిరూపక ముద్రాముద్రిత సవ్యహస్తరాయుమ్ ॥ ౧౭ ॥

నిఖిలలోకోజ్జీ జీవిసాళుగ్గళుక్కు ప్రథమావతార పర్యన్త భాగ ప్రదర్శకమాన దక్షిణహస్తముద్రన్యాసముమ్ ॥ ౧౮॥

మర్త్యముళ్ళ భుజద్వయఙ్గళాలే పరవాసుదేవనై పరమ వ్యోమత్తిలె అచంచల ప్రతిష్టై పణ్ణి భగవత్ప్రాప్తస్సంతతాన్తరంగీయా కైయాలె తదనురూప నిగ్రహానుగ్రహ నియన్త్వ త్వాధికార లబ్ధిసూచకమాయ్. "పరదా భయహస్తశ్చ శఙ్ఖ చక్రధరం ప్రభుం" యెనిర్గపడియె శఙ్ఖచక్రో జ్వలపాణి పఙ్క జరాయుమ్ ॥ ౧౯ ॥

చతుర్విధపురుషార్థ ప్రధానదీక్షి తఙ్గళెన్ను. తోత్తు విక్కుం చతుర్విధ చిహ్న చిహ్నితఙ్గళాన చతుర్భుజోపేతరాయుమ్ ॥ ౨౦ ॥

విచిత్రమణి మంజరీమంజుళ వలారిశిలామాలా మణ్ణల జ్వాలాజ్యోతిత కంబు కణ్ణాభరణ దీ ప్రరాయుమ్ ॥ ౨౧ ॥

హృద్గత విజ్ఞాన సుధానిస్యన్దల్లోల శీకరశీతళ భారతీ ముక్తావలీ విస్ఫుత వసున్ధరరాయుమ్ ॥ ౨౨ ॥

వివిధవిచిత్ర పాపప్రచురర్ కళాన ప్రాకృత ర్కుళుక్కు ప్రజ్ఞాప్రదాన ప్రభాకరావిర్భావమ్ యెన్నుంపడి విళఙ్గుకిన్ర సద్యోవికసిత పుణ్డరీక ప్రభాచోరఙ్గళాన తిరుక్కణ్కళ ముకుమ్ ॥౨౩॥

సునిర్మల విమలవిశాల ఫాల ప్రకాశమాన సుధా ప్రవాహనీకాశ శుద్ధోర్ధ్వపుణ్ణ శోభైయుమ్ ॥ ౨౪ ॥

అతనిడైయిల్ కమనీయకౌస్తుభ రత్న రేఖారఞ్జిత దివ్య శ్రీచూర్ణ చిహ్నముమ్ ॥ ౨౫ ॥

అనేక దివాకర సుధాకర సఙ్కలన సఙ్కలిత రత్న జ్వాలా జాజ్వల్యమాన మకుటాభరణ త్తిన ముకుమ్ ॥ ౨౬ ॥

ఏవంభూత సకలభూత భావనస్వభావరాయుమ్, తదా ప్రభృతి, "యెషామాద్యం వైష్ణవం సృష్టీ రాద్యా" యేన్పతిల్ శొల్లియపడియె సకలజగదర్చావతారసన్నదికళిల్ అర్చక ప్రథమావతార మెన్నున్నడి విళఙ్గుకిర శ్రీవిఘనోమునివరేణ్య దేశికరె ఇప్పోదుసాక్షాత్తాక దేవరీరైసేవిత్తు "ధన్యోహం కృతకృత్యోహమ్" యేన్గిరపడియె సేవిత్తవర్ కళై కృతార్థ రాకుంపడి ఏట్రంతరుళి యిరుక్కు మిరుప్పు మహీమణ్ణల మహిత పుణ్యఫలమో ॥

జగజ్జననీ జాయమాన వాత్సల్యవేష విశేషమో ॥

భవన్నిరవధిక దయాసాగర కల్లోల కన్దళమో ॥

ఎన్నుంవికల్పిక్కుం బడి ఏవంరీతియాయ్ సకలజన మనో నయనానందకరాగ నిత్యశ్రీ నిత్య మఙ్గళమాహ ఎళున్తకుళి యిరున్దువా ష్ణ్ తిటు గవా ష్ణ్ తిటుక వె ॥

శ్రీ విఖనోమునివరేణ్యదేశిక రె తిరుమంజనం కణ్ణరుళ వేణుం ! జయవిజయీభవ.

శ్రీ విఖనసాచార్యర్ చన్దనక్కాప్పు కట్టియమ్

నాయిన్దేన్, నాయిన్దేన్

నైమిశే నిమిశక్షేత్రేగోమత్యా సమలఙ్కృతె, హరెరారాధనాసక్త వన్దే విఖనసంమునిమ్॥. కాషాయశోభికమనీయ శిరానివేశం దణ్డత్రయోజ్వలకరం విమలోపవీతం, విద్యుద్దినేశనిభముల్ల సదూర్ధ్వపుణ్ణ్రం రూపన్తవాస్తు విఖనోముని మాశ్రయే 2 గ్రే ॥

పరాక్ పరాక్ స్వామీ పరాక్

"తస్మాద్వేదా న్తసారో 2 యమ్ముని రూపం సమాశ్రిత :" ఏన్గిరపడియె స్వామి యినుడైయ గర్భ త్తిల్ నిన్రుం వేద సారాంశమెన్గిర మునిరూపత్తైవకిత్తు అవతరిత్తువన్దవే ర్వైయారవో ॥ ౧ ॥ భృగ్వత్రికాశ్యప మరీచ్యాది మునికళుక్కు చాతుర్ల క్ష గ్రంథఙ్గళై ఉపదేశిత్త వే ర్వైయ్యారవో ॥ ౨ ॥ లక్ష్మీ విశిష్టాద్వైత భాష్యత్తై నిర్ధారణమాక నిర్ధారణం పణ్ణివన్ద వేర్వై యారవో ౩ ॥ షణ్ముతత్తెయుం స్థాపిత్తు చతురఙ్గస్సైనై యుధన్స్ వన్మునిన్ర వేర్వే యారవో ॥ ౪ ॥ నైమిశారణ్యత్ త్తిల్ తవమిరున్దు తువండు వన్ద వేర్వైయారవో ॥ ౫ ॥ నూత్తై యెట్టు త్తిరుప్పతిక ళైయు మర్చిత్తుసేవిత్తు భావిత్తువన్ద వేర్వైయారవో ॥ ౬ ॥ వైయకత్తిలి తర్క్కు న్రుం సమమిల్లై యెన్రు వాల్మీకి ఆశ్రమ త్తిల్వన్దుళ్ళవేర్వైయారవో, ॥ ౭ ॥ శఙ్ఖనిధి పద్మనిధి సహస్రధారా శోభితరాయ్ శ్రీవిఖనోమునివరేణ్య దేశిక రే అన్దణర్చిన్తామణియె శ్రీకుశలవ పురియెన్రుం ఉలకెఆవాఆదివ్య తిరుమఞ్జనఙ్కుండరుళవుమ్ ॥

మంగళమ్

లక్ష్మీశ హృదయాంభోధిచన్ద్రాయానఘ మూర్తయే తేనోపదిష్టనిగమ శీర్షశాస్త్రాయ మఙ్గళమ్ ॥

వైకుణ్ఠపతినా భూమ్యా మర్చారూపస్యచాత్మనః, ఆరాధనేని యుక్తాయ హరిభక్తాయ మఙ్గళమ్ ॥ ౨ ॥

భృగ్వత్రికాశ్యపాదీనాం శ్రీశారాధనపద్ధతీ :, సమ్య గధ్యాపయామాస తస్మైద్యేయాయ మఙ్గళమ్ ॥ ౩ ॥

శ్రవణె శ్రావణె శుక్ల పౌర్ణమ్యా మిన్దువాసరె। పుణ్యం శ్రీనైమిశారణ్యమలంచ క్రెస్తు మఙ్గళమ్ ॥ ౪ ॥

వరదాభయ చక్రాబ్జ త్రిదణ్డాంబుజధారిణె కిరీటహారకేయూర భూషితా యాస్తు మఙ్గళమ్ ॥౫ ॥

శ్రీవెఙ్కటేశ పృషభాద్రీశ రఙ్గేశ్వరాదిర్మాశిష్యై రా రాధయామాస తస్మై శ్రేష్ఠాయ మఙ్గళమ్ ॥ ౬ ॥

స్వసూత్రేణ రమాభర్తుర్విధా యారాధనక్రమమ్ ! లోకా నుజ్జీవయామాస తస్మై ప్రాజ్ఞాయమఙ్గళమ్ ॥ ౭ ॥

యత్కృతం వేఙ్కటార్యేణ విఖనో మునిమఙ్గళమ్ ॥ ఆశాస్తేను దినం సోపి భవేన్మఙ్గలభాజనమ్ ॥ ౮ ॥

లక్ష్మీవల్లభ సఙ్కల్ప వల్లభాయ మహాత్మనె, శ్రీమద్విఖనసే భూయాన్నిత్య శ్రీర్నిత్యమఙ్గళమ్॥ కమలేశ తనూజాయ కళ్యాణగుణశాలినె శ్రీమద్వైఖానసార్యాయ మునివర్యా యతేనమః !

కమలాధవ కరుణారస తటినీకలశాబ్ధిం విమలాశయ మమలానఘమూర్తిం విగతార్తిమ్ ॥ అజపూర్వజ మరుణాంబుజ చరణం మమశరణం। భజమానస విఖనోమునివర

దేశిక మనిశమ్ ॥ శ్రీనైమిశవనవాసిన మరుణామలవసనమ్ । వరుణాలయ తనయాపతి తనయంనతసదనమ్ । భృగుకాశ్యప ముఖతాపస గుణపూజిత మజినమ్ । భజమానస విఖనోముని పరదేశికమనిశమ్ ॥

లోకేలుప్యద్విపేకే కుమతి జనకులైర్వ్యాకులె జీవనజాలె ।విష్ణోర్భక్త్యా విహీనె ధరణి ముపగతె మాధవెధర్మసిద్ధ్యై । అర్చా। రూపస్య తస్యానఘ చరణయుగారాధనా యావతీ ర్ణఃక్షేత్రె శ్రీనైమిశాఖ్యె సజయతుభగవాన్విశ్వవన్ద్యోమునీంద్ర ః ॥-

కువాదిజనవేతణ్ణ పాలనోద్యుక్తకేసరీ । తాపత్రయమహాసర్పదర్పోత్థాతఖగేశ్వరః । మాయాన్ధకార విధ్వంస దిననాథస్తపోనిధిః ! కామలోభమదాంభోద మోచనె చణ్ణ మారుతః । దూషణత్రయపైశాచ మోచనెమన్త్రవిత్తమః । దంభాహంకార శైలేన్ద్ర భేదనెసురనాయక ః ॥

విశ్రాన్తవిద్వన్నివహ సస్యోజ్జీవనవారిదః। వినతానన్త మునిరా ట్కుముదామృతదీధితిః। శ్రీపత్యారాధనెసక్త ః శ్రితవాత్సల్యభూషణః । శ్రీమద్వికనసాచార్య శ్చిరం విజయతాం ప్రభమ్।

అస్మద్ధ్యాష్యకార తనియన్

శ్రీవేఙ్కటేశకరుణామృత సేకలబ్ధవేదాన్తదేశిక పదాయ బుధోత్తమాయ।వైఖానసాన్వయ మహాబ్ధిసుధాకరాయ శ్రీశ్రీనివాసగురవె మహతేనమోస్తు॥ శ్రీశ్రీనివాసమఖినం వన్దేవేదాన్తదేశికమ్। ఉధృతంశృతిచూడాభ్యైర్యోనార్చా మహీమామృతమ్ ।

హెచ్చరికై

శ్రీవేఙ్కటేశ పదాంభోజ మత్తభృందాయిత రాయ్ వాది మత్తేభకణ్ఠీరవా ॥ హెచ్చరికై॥ స్వామి హెచ్చరికై ॥

శ్రీలక్ష్మీవిశిష్టాద్వైత సిద్ధాన్తనిర్ధారణ బద్ధకౌతుక శ్రీవర యోగి సార్వభౌమా ॥హె॥ స్వా॥
భృగ్వత్రిమరీచ కాశ్యపాది సంసేవ్యమాన పాదపఙ్కజ కృపామాత్ర ప్రసన్నదేశిక ॥హె ॥స్వా॥
శ్రీమద్గోదాగ్రజాభిధానా ॥ హె ॥ స్వా ॥
గంభీరాంభ స్సముద్భూత స్సమ్ప్లుష్టనాళ రవివికసిత పుణ్డరీక దళామలాయతేక్షణా ॥ హె ॥ స్వా ॥
పద్మావతీ కటాక్షవీక్షణ పాత్రభూతా ॥ హె ॥ స్వా ॥
చార్వాక గర్వ నిర్వాపణ బద్ధకౌతుక ॥ హె ॥ స్వా ॥
శ్రీమన్నంద నంద సున్దరీసుతా ॥ హె ॥ స్వా ॥
వాల్మీక్యాదిమహర్షి సంసేవిత పాదపద్మయుగళ ॥ హె ॥ స్వా ॥
అఖిల జగ ద్ధితానుశాసన ప్రవర్తన శ్రుతిశిఖర నిగమాన్తజాల భిషగ్వల ॥హెత్సరికై ॥ ౨ ॥ స్వా ॥

శరణమ్భవ కరుణామయి కురు దీనదయాళో హరిమానస సరసోద్భవ విఘనో హెత్సరికా ॥ ౧ ॥ కరుణామృత వరుణాలయ పరిపూర్ణకృపాబ్ధే హరిబిమ్బ సమారాధనకృతధీ హెత్సరికా ॥ ౨ ॥ కురుకాపుర గురుసన్తత చరణామ్బుజయుగళా, ధరణీధర మునివన్దిత తత్సద్దైత్సరికా ॥ ౩ ॥ పరిపూర్ణ శశా జ్ఞానన ఫలకె హరిపదవత్, సితమృత్కుత పరిమోర్ధ్వ సుపుణ్ణ హెచ్చరికా ॥ ౪ ॥ శరదభ్రసమానోర్ధ్వ సుపుణ్ణాన్తరమధ్యె, సుహరిద్ర హిరణ్యార్ధ సురేఖా హెచ్చరికా ॥ ౫ ॥ హరిమానస గర్భా నర్త నిజదోర్యుగమూలే అరిశఙ్ఖ సుచిహ్నోజ్వల విఖనా హెచ్చరికా ॥ ౬ ॥ కరపఙ్కజ ధృతచక్ర, ధవళశఙ్ఖ మహాత్మన్, హరిసైన్యప విభవోన్నత విభవా హె చ్చరికా ॥ ౭ ॥ సురవైరి హీరణ్యా సుర సుత సన్నుత చరిత పర మ ప్రహ్లాదార్చితపాదా హెచ్చరికా ॥ ౮ ॥

సమాప్తమ్

ఖగోళశాస్త్ర విజ్ఞానము (ASTRONOMY)

Ravi Astro Seva Kendra, Tirupati.

భగవంతుని సృష్టి విచిత్రము. అందులోని ఖగోళము, భూమి, సముద్రములు, వాతావరణములను గురించి ప్రత్యేక ప్రత్యేక శాస్త్రములు గలవు. ఈ సృష్టిలోని నక్షత్రములు, గ్రహములు వగైరా గగనతలము లోనున్న విశేషములు వివరించునది ఖగోళశాస్త్రము. మనము చూచుచున్న ప్రకృతి, జీవరాసులు వాటి ఉత్పత్తి, పెరుగుదల, నాశనము ఒక క్రమ పద్ధతిలో యుండును. యిందలి విచిత్రములు, అందములు, ఫలములు అన్నియూ మనకు ఆనందమును కూర్చుచున్నవి. అట్లే గ్రహములు, నక్షత్రములు ఒక క్రమపద్ధతిలో వాటివాటి కక్ష్యలో నుండును. యిదంతయూ భగవంతుని ఆజ్ఞయే సుమా.

సంఖ్యాతీత నక్షత్ర విరాజమానమైన జ్యోతిర్లోక మొక బ్రహ్మాండ సృష్టి. దీనిని పాలపుంత (Milky way) అందురు. ఈ పాలపుంతలో ఎన్నియో నక్షత్ర కూటములు (Galaxies) కలవు. అందులో సూర్యగ్రహము దాని చుట్టూవున్న భూమి, నవగ్రహములు, నక్షత్రములు అన్నీ కలసి సూర్యగ్రహ కూటమిగా చెప్పవచ్చును. పాలపుంతలో ఈ సూర్యగ్రహకూటమి అంతయూ కలసి ఎంతవున్నదో తెలుసా ? మహాసముద్రములో ఒక చిన్ననీటి బిందువు గాని ఒక పెన్సిల్ చుక్క గాని ఎంత అల్ప పరిమాణముండునో అంత పరిమాణము మాత్రమే. గురుత్వాకర్షణ శక్తి వలన కొన్ని వేల నక్షత్రములు ఒకటిగా యున్న సముదాయమును Galaxy అందురు. ప్రస్తుతము ఈ వ్యాసములలో మనకు కన్పించుచున్న సూర్యగ్రహ Galaxy ని గురించి వివరించుటకు ప్రయత్నము చేయబడును.

నక్షత్రముల నుంచి మనకు వచ్చుచున్న కాంతి యొక్క వేగము వూహకందనిది.

ఈ కాంతి వేగము (Speed of light) - 2,99,792.5 Km Per Second అనగా 1, 86, 282. 4 మైళ్ళు సెకనుకు.

సూర్యునికి, భూమికిగల సగటు దూరము - 93 మిలియన్ల మైళ్ళు.

దీనినే Astronomical Unit (AU) అందురు. 149. 6 million km. ఒక కాంతి సంవత్సరమనగా (light Year) - 63,240 AU లేక 5.88 trillion miles

భూమిపైగల సంవత్సర ప్రమాణము ననుసరించి కాంతిసంవత్సర ప్రయాణము యొక్క ప్రమాణము నిర్ణయింపబడినది.

సూర్యుని నుంచి వెలువడిన కాంతి భూమిని చేరుటకు ఎనిమిది నిమిషముల కాలము పట్టును.

1 మీటరు అనగా 3.28 అడుగులు.

1 కిలోమీటరు అనగా 1000 మీటర్లు, 0.62 మైళ్ళు.

ఈ సూర్యగ్రహ galaxy ని మన ప్రపంచము (our universe) గా వ్రాయబడుచుండును. దీనిపై పాశ్చాత్యులు ఎన్నో వివరములు సేకరించినారు, యిప్పటికీ సేకరించుచున్నారు. వాటిని గురించి ఆయా సందర్భములలోగాని, చివరిలోగాని వివరించబడును.

మొదట మన పూర్వులు వివరించినది చూద్దాము. ప్రపంచములో ప్రతి ప్రదేశములోను నక్షత్ర సంచారమును గుర్తించి వాటిననుసరించి మానవుడు కర్మలను నిర్ణయించుకొనెడి వారు. ఆటవిక జీవులు కూడా ఆకాశములో చూచి ఫలానానదికి నీరు వస్తుందనో, వర్షాలు వస్తాయనియో గుర్తించెడివారు. సూర్యదేవతారాధన అన్ని జాతులలోను ప్రపంచమంతటాగలదు. విభిన్నమతములు వచ్చిన తర్వాత కొన్ని చోట్ల యీ ఆరాధన నిలచిపోయినది. హిమాలయ ప్రాంతములో పర్వత రాజ్యములలో ఈ నాటికి ఈ సూర్యోపాసన గలదు. DONYI అనగా సూర్యుడు. POLO అనగా చంద్రుడు. DONYI POLO అనే పేర్లతో వారిని మంత్రములతో ఆరాధిస్తారు. ఆ మంత్రములకు వ్రాతలిపిలేదు.

ఖగోళవిజ్ఞానమును గురించి వేదములలోను, వేదాంగములలోను, పురాణములలోను, చెప్పబడినది. ఆ తర్వాత పరిశోధనలు జరిపినవారు, లగధుడు, ఆర్యభట్టు, వరాహమిహిరుడు, బ్రహ్మగుప్తుడు, లల్లా, భాస్కరాచార్య, శ్రీపతి మొదలగువారు... వీరి తర్వాత కృషి చేసినవారు, ప్రస్తుతము చేయుచున్నవారు అనేకులు గలరు. ఆయా సందర్భములలో వారిని గురించి వారి గ్రంథముల గురించి వివరించబడును.

సృష్టి క్రమములో నవగ్రహములు, నక్షత్రముల ఉనికి, వాటి భ్రమణము, వాటిని గురించిన వివరములు మాత్రమే ఈ వ్యాసములలో యివ్వబడును. గణిత భాగమునకు సంబంధించిన వివరములు అవకాశమును బట్టి వేఱే శీర్షిక క్రింద యివ్వబడును. ఖగోళశాస్త్రము అగాధమైనది. దానిపై ఆసక్తి కలుగుటకు మాత్రమే కొన్నిటిని వ్రాయగలముగాని సంపూర్ణముగా ఈ వ్యాసములలో వ్రాయలేము. సూర్యుని కాంతి వివరించుటకు దివిటీని ఉదహరించగలమా?

భూగోళము / భూమి తన చుట్టూ తాను తిరుగుచూ సూర్యుని చుట్టూ తిరుగుచున్నది. తన చుట్టూ తాను తిరుగుటకు సుమారు ఒక రోజు కాలము లేక 23 గం. 56ని. 04 సెకన్లు పట్టును. సూర్యుని చుట్టూ ఒక ప్రదక్షిణము చేయుటకు ఒక సంవత్సర కాలము పట్టుచున్నది.

భూమి యొక్క వ్యాసము - 12, 756 Km.

భూమి యొక్క చక్రభ్రమ వేగము - 30 Km Per sec.

భూమికి, సూర్యునికి గల సగటు దూరము - 149,600,000 Km.

ప్రస్తుతము మనమనుకొనుచున్న ఐదు ఖండములుగా భూభాగము మొదట నుంచీ లేదు. ఒకానొకప్పుడు అనగా 180 మిలియన్ సంవత్సరములకు పూర్వము ఆఫ్రికాదేశము నానుకొని పశ్చిమ భాగములో దక్షిణ అమెరికాయున్నూ, ఆఫ్రికాకు తూర్పు భాగములో Madagascar అను దేశము ప్రక్కగా భారతదేశము ఒక దీవిగాను (Island) వుండెడివి.

భారతదేశము ఉత్తరముగా జరిగి జరిగి భూభాగమును తాకగా హిమాలయ పర్వతములుద్భవించెననియూ, దక్షిణా అమెరికా జరిగి జరిగి ఉత్తర అమెరికాక్రిందకు చేరెననియూ, ఆస్ట్రేలియా ప్రత్యేక దీవి (Island) గా అయినదనియూ, అట్లే ఇతర ద్వీపములు, ఖండములలో మార్పు జరిగినదనియూ ఈపరిణామమును ఆధునిక శాస్త్రవేత్తలు నిర్ణయించినారు.

వేదములలో మొదట అంతయూ నీటితో సముద్రమయముగా నుండెననియూ, తర్వాత భూమి అందులో నుంచి పుట్టెననియూ చెప్పబడినది. (చూడుడు ఋు. సం. 10-160). ఇతర వేదములలో కూడ

"ఆపో వా ఇదమగ్రే సలిలమా సీత్"అని చెప్పబడెను.

- తై. బ్రా - అష్టక । - అధ్యా ॥ అనువాకం - 3

"తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః ।
ఆకాశాద్వాయు ः । వాయోరగ్ని ः । అగ్నే రాపः ।
అద్భ్య పృథివీ । పృథివ్యా ఓషధయ ः
ఓషధీ భ్యోన్నం అన్నాత్ పురుషः ।

- తైత్తిరీయోపనిషత్ 2. । బ్రహ్మవల్లీ ప్రథమ ఖండ.

అనగా ఆత్మ నుండి ఆకాశము, ఆకాశము నుండి వాయువు, వాయువు నుండి అగ్ని, అగ్ని నుండి నీరు, నీటి నుండి భూమి, భూమి నుండి ఓషధులు, ఓషధుల నుండి ఆహారము, ఆహారము నుండి వీర్యము, వీర్యము నుండి పురుషులు (ప్రజలు) కలిగిరి.

ఋగ్వేద కాలములో మూడు ఆకాశములున్నట్లు చెప్పబడినది. "తిస్రోద్యావः సవిత్రుర్ద్వా ఉపస్థాం ఏకాయమస్య భువనే విరాషాట్"- ఋు. సం. 1. 35. 6

మూడు ఆకాశములు గలవు. రెండు సూర్యుని యందు, యమునియందు ఒకటి గలవు.

భూమికి ఆకాశమునకు మధ్య అంతరిక్షము (Space) కలదని వర్ణించబడినది. విరాట్పురుషుని వర్ణించుచూ

"నాభ్యా ఆసీదంతరిక్షం శీర్ష్ణోద్యౌः సమవర్తత । పద్భ్యాం భూమి ः । -పురుషసూక్తము.

భూమి, అంతరిక్షము, ఆకాశము అనువాటిని గురించియూ ఆకాశములో సూర్య, చంద్రాదుల గమనమును గురించియూ చెప్పబడినది. చంద్రుడు భూమికి దగ్గఱగా నుండుననియూ, అతను పక్షివలె అంతరిక్షములో తిరుగుచుండుననియూ, సూర్యుడు ఆకాశములో తిరుగుచుండుటచే దూరముగా నుండెననియూ ఋగ్వేదములో చెప్పబడెను. ఋు. సం. 1-105 -11 మంత్రము మరియు దానికి శాయన భాష్యము చూడవలయును.

ఆకాశము కంటె పృథివి చిన్నది అని కూడా వారికి స్పష్టముగా తెలియును. చూడుడు ఋు సం. 1 - 52. 11 మరియు తై. బ్రా. 3. 11. 1.

సూర్యుడొకడే యనియూ, సూర్యోదయము అతని వలన రోజుకొకసారే కలుగుననియు వేదములో చెప్పబడెను.

"ఏక ఏవాగ్నిర్బహుధా సమిత్ధ ఏకః సూర్యో
విశ్వమను ప్రభూత ః। ఏకై వోషా సర్వమిదం విభాతి." - ఋు. సం. 8. 58. 1.

వేదకాలములో యజ్ఞములకు ప్రాధాన్యత ఎక్కువగా యుండెడిది. ఆ యజ్ఞములకు కాలము ముఖ్యము. కాల నిర్ణయమునకు సూర్య చంద్రుని గమనమును వాటి వలన తిథి, నక్షత్రాదులు గుర్తించెడివారు. అందుచే జ్యోతిషము వేదాంగముగా అయినది.

భూమి గుండ్రముగా యున్నదనియూ, సూర్యునికి అస్తమించుట, ఉదయించుట లేవనియూ అనగా మనకు మాత్రమే అనిపించుననియూ ఐతరేయ బ్రాహ్మణము. 14. 6 లోయిట్లు చెప్పబడినది.

"సవా ఏష న కదాచనాస్తమేతి నోదేతి తం యదస్తమేతీతి
మన్యంతేన్న ఏవ ....."

భూమి గుండ్రముగా ఏ ఆధారము లేక తిరుగు చున్నదని చెప్పబడెను. చూడుడు.

"చక్రాణాసః పరీణహం పృథివ్యా హిరణ్యేన మణినా శుంభమానాః। నహిన్వానాసస్తి తిరుస్త ఇంద్రం పరిస్పశో ఉదథాత్సూర్యేణ। - ఋు., సం. 1. 3. 8.

భూమి యొక్క వృత్తపు అంచున వున్నవారు. బంగారు ఆభరణములు ధరించినవారు ఇంద్రుని వెడల గొట్టలేక పోయిరి. అతను వారిని అప్పుడు సూర్యకాంతితో కప్పెను అని భావము. "పరీణహం చక్రవాస" అనుటచే భూమి చదరముగా లేదని గుండ్రముగా యున్నదని వారికి తెలియునని చెప్ప వచ్చును. విష్ణు సూక్తములనబడు "అతోదేవా అవస్తునో" ' అను ఆరు మంత్రములు (RV. 1. 22. 16 to 21) విష్ణువు, సూర్య గమనములను తెలుపు చున్నవి. (సశేషము)

కార్తిక వన సమారాధన మహోత్సవం

ఆంధ్రప్రదేశ్ శ్రీ వైఖానస మహామండలి, హైదరాబాద్ వారిచే ది. 23 - 11 - 1997న హైదరాబాద్, నారాయణ గూడలోని కేశవ్ మెమోరియల్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 'మండలి' వ్యవస్థాపకులలో ఒకరైన శ్రీమాన్ పరాశరం వెంట శేషాచార్యులుగారు విచ్చేసారు. ఈ కార్యక్రమం ఉదయం గం॥ 9.00 లకు విష్ణు సహస్రనామ పారాయణతో ఆరంభమైంది. ఆ తదుపరి ధాత్రీ తులసీ సమేత దామోదర పూజ, శ్రీమాన్ పరాశరం దేశికాచార్యులు. తెనాలి మరియు పెద్దింటి రామకృష్ణమా చార్యులు - నర్సాపురం, గారల ఆధ్వర్యంలో నిర్వహింపబడింది. అటుపిమ్మట 'మండలి' అధ్యక్షులు శ్రీమాన్ శ్రీభాష్యం రాధాకృష్ణమాచార్యులుగారి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథికి సన్మానం జరిగింది.

వికసన తాంబూలములు

* కృష్ణాజిల్లా విజయవాడ వాస్తవ్యులు డాక్టర్ వేదాంతం రామకృష్ణమాచార్యులు - భానువాణీల మనుమరాలు, శ్రీ టి. మురళీధర్ - రాధాసాయిల ద్వితీయ కుమార్తెకు ది 24-11-97న విజయవాడలో బారసాల జరిగి, చిరంజీవికి "భావన శ్రావణి" అని నామకరణం చేసిన సందర్భంలో తాతగారైన రామకృష్ణమాచార్యులు గారు శ్రీ వైఖానస పత్రికకు వికసన తాంబూలం రూ. 58/-లు సమర్పించిరి.

* తూర్పు గోదావరి జిల్లా, కడియం మండలం, వీరవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కోదండరామస్వామి వారికి ది. 25-11-97న శ్రీ బచ్చు సంగరాజుగారి దంపతులచే, లక్ష తులసి, లక్ష కుంకుమార్చనలు జరిపిన సందర్భంగా అర్చక స్వాములు శ్రీమాన్ పెదపూడి భాస్కర రామాచార్యులు గారి ద్వారా శ్రీ వైఖానస పత్రికను వికసనతాంబూలం రు. 58లు సమర్పించిరి.

* కృష్ణాజిల్లా మచిలీపట్నం-పరాసుపేటలో వేంచేసియున్న శ్రీ సువర్చలాంజనేయస్వామి వారి సన్నిధిలో ది 11-12-97న హనుమద్వ్రతములో జరిగిన కళ్యాణములో ఉభయదాత శ్రీ నాగేశ్వరరావుగారు, శ్రీ వైఖానస పత్రికకు, వికసన తాంబూలం రు. 50/- లు శ్రీమాన్ ఆత్రేయ శ్రీనివాస గారి ద్వారా సమర్పించిరి.

* గుంటూరు జిల్లా బాపట్లలో వేంచేసియున్న శ్రీ ప్రపత్తి ఆంజనేయస్వామి వారి ఆలయములో ది. 6-12-97న పండిత వేదాంతం దేశికాచార్యులు- శ్రీమతి ధనలక్ష్మిగార్ల ద్వితీయ కుమారుడు చి॥ వాసుదేవభట్టాచార్యులు వివాహమహోత్సవం సందర్భంగా శ్రీ వైఖానస పత్రికకు వికసన తాంబూలం రు. 75/-లు సమర్పించిరి.

* తూ॥గో॥ జిల్లా, మోడేకుర్రు వాస్తవ్యులు, శ్రీమాన్ వాడవల్లి చిన శోభనాద్రాచార్యులు గారి మనుమరాలు, లేటు వెంకట భాస్కర గోపాలకృష్ణమాచార్యులు గారి ఏకైక పుత్రిక కుమారి చి॥ సత్య సూర్య నాగ వెంకట లక్ష్మీ రూప ది 16-12-97న పుష్పవతి అయిన సందర్భంగా శ్రీ వైఖానస పత్రికకు వికసన తాంబూలం రూ. 116 లు సమర్పించిరి.

* కృష్ణాజిల్లా విజయవాడ దుర్గాపురం సాంబమూర్తిరోడ్‌లో వేంచేసియున్న శ్రీ కోదండరామ ఆలయమునందు ది 25-12-97 గురువారం రోజున భక్తులు, వైఖానస మహామండలి, వైఖానస యూత్ ఫోరం వారి సహకారములతో శ్రీ కోదండరామస్వామికి లక్ష తులసిదళార్చనను అర్చకులు, శ్రీమాన్ వేదాంతం పార్థసారధి ఆచార్యుల వారు జయప్రదముగా జరిపించిన సందర్భములో శ్రీ వైఖానస పత్రికకు వికసన తాంబూలము రూ. 60/-లు సమర్పించిరి.

* ప॥గో॥ జిల్లా అన్నదేవరపేటలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి ఆలయములో ది 25-12-97 గురువారం రోజున శ్రీమాన్ శ్రీనివాసుల శేషాచార్యులుగారి ఆధ్వర్యములో శ్రీ సీతారామచంద్రులకు లక్ష తులసి పూజ లక్ష కుంకుమార్చన జరిపి, తదనంతరం గ్రామస్తులకు

అన్నదానం జరిపించిన సందర్భంలో అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాస చక్రవర్తిగారు శ్రీ వైఖానస పత్రికకు విఖనస తాంబూలము రూ. 58/-లు సమర్పించిరి.

* తూర్పుగోదావరి జిల్లా గంగవరం వాస్తవ్యులు శ్రీమాన్ సుదర్శనం వెంకటాచార్యులు వారి తృతీయ కుమారుడు చి॥ శీతారామాచార్యులకు ది 16-11-97న వివాహము జరిగిన శుభసందర్భంలో శ్రీ వైఖానస పత్రికకు విఖనస తాంబూలం రూ. 58 లు సమర్పించిరి.

* తూర్పుగోదావరి జిల్లా, భీమనపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ది 31-12-97 న గ్రామస్థుల సహకారముతో లక్ష తులసీ దళార్చన, శాంతి కళ్యాణం జరిపించిన సందర్భంలో ఆధ్వర్యులు శ్రీమాన్ సుదర్శనం వెంకట జనార్ధనాచార్యులు - వాడపర్రు వారు శ్రీ వైఖానస పత్రికకు విఖనస తాంబూలం రూ. 58 లు సమర్పించిరి.

* కృష్ణాజిల్లా ఆకులమన్నాడ వాస్తవ్యులు కీ॥ శే॥ డాక్టర్ రొంపిచర్ల భట్టర్ కోదండ రామాచార్యులుగారి 19వ వర్ధంతి ది 11-11-97న మచిలీపట్నంలో జరిగిన సందర్భంలో, వారి కుమారులు బాలకృష్ణ, వాసు, శ్రీనివాస్, పార్థసారధి, శేషసాయి, ప్రసన్నలు, శ్రీ వైఖానస పత్రికకు విఖనస తాంబూలము రు. 60 లు సమర్పించిరి.

* ప్రకాశం జిల్లా దుద్దుకూరు వాస్తవ్యులు శ్రీమాన్ నారాయణం చిన హనుమాచార్యులు గారి తండ్రి కీ॥శే॥. నారాయణం రంగాచార్యులుగారి ప్రథమ వార్షిక ఆరాధనోత్సవము సందర్భంగా శ్రీ వైఖానస పత్రికకు విఖనస తాంబూలము రూ. 50-లు సమర్పించినారు.

* నల్లగొండ జిల్లా తమ్మర వాస్తవ్యులు కీ॥శే॥ "భక్త కవిశేఖర" నరహరి గోపాలాచార్యులు గారి సంవర్సర విమోకములు, 97 డిశంబరు 19, 20, 21 తేదీలలో జరిగిన సందర్భంగా, వీరి కుమారులు శ్రీమాన్ నరహరి నరసింహాచార్యులుగారు, శ్రీ వైఖానస పత్రికకు విఖనస తాంబూలం రూ. 100/- లు సమర్పించిరి.

తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే ప్రచురించబడిన శ్రీ వైఖానస శాస్త్ర గ్రంథములు

1. విమానార్చన కల్పము
2. ఖిలాధికారము
3. క్రియాధికారము
4. ప్రకీర్ణాధికారము
5. యజ్ఞాధికారము
6. కాశ్యపజ్ఞానకాండ
7. సమూర్తార్చనాధికరణం
8. వైఖానసము
9. అర్చనా తిలకము
10. అర్చనా నవనీతము
11. శ్రీ వైఖానస సంధ్యావన్దనము
12. ఉత్తమ బ్రహ్మవిద్యాసారము
13. శ్రీ వైఖానస మహిమ మంజరి
14. శ్రీ వైఖానస సిద్ధాన్త లేశాదర్శము
15. శ్రీ వైఖానసోపాఖ్యానము
16. ఆనంద సంహిత
17. ధ్యాన ముక్తావళి
18. త్రిశతి
19. ఆహ్నికామృతము
20. వాసాధికారము
21. శ్రీ వైఖానస గృహ్య సూత్రము (2 భాగాలు)
22. లక్ష్మీ విశిష్టాద్వైతభాష్యము

మరీచి గ్రంథమాల

గ్రంథ ముద్రణ ప్రణాళిక

D. వికసనాచార్యులు

కార్యదర్శి, SVDSV సభ, తిరుమల

శ్రీ వైఖానస శాస్త్ర గ్రంథములను లోగడ ఈగావారిపాలెం వారు అచ్చు వేసియున్నారు. అంతకు ముందు ఈ శ్రమ చేసినవారు లేరనియే చెప్పవచ్చును. ఆనాడు గ్రంథ సేకరణ, పరిష్కరణ, ముద్రణ, ఆర్థిక పరిస్థితులు ఎంతో కష్టముతో కూడియున్ననూ వారు పట్టుదలతో పత్రిక నడుపుటయూ, గ్రంథములు వేయుటయూ ఆశ్చర్యకరమైన విషయము. వారికి నా హృదయ పూర్వక నమస్సుమాంజలులు.

వారు దాదాపు 50 పుస్తకములు అచ్చువేసినారు. అందులో కొన్ని మాత్రము పునర్ముద్రణ అయినవి, కొన్ని పునర్ముద్రణలో యున్నవి. యింకనూ 30 పుస్తకములు వైఖానసమునకు సంబంధించినవి పునర్ముద్రణ కావలసి యుండును. అవి కూడ ఏదో విధముగా ముద్రించి భావి తరము వారికి అందివ్వటము సభ యొక్క లక్ష్యముగా పెట్టుకున్నాము. దానికి సుమారు మూడు లక్షల రూపాయలు కావలసి యున్నవి. ఈ కార్యక్రమము త్వరితగతిలో విజయవంతము చేయుటకు ఒక ప్రణాళిక రూపొందించ బడినది. దాని వివరములు.

1. సభ ద్వారా విరాళములు వసూలు చేయుట : ఒక్కొక్క దాత వద్ద విరాళముగా ఐదు వేల రూపాయలు తక్కువ కాకుండా స్వీకరించబడును. దాతల యొక్క list ప్రతి పుస్తకము యొక్క చివరి పేజీలో వేయబడును. ప్రత్యేకించి వేయబడదు. పదివేల రూపాయలు యిచ్చినచో cover page last పేజిపై వారి ఫోటో మరియు Bio - Data ఒక్క పుస్తకముపై మాత్రము వేయబడును. దాతలకు ప్రతి పుస్తకము రెండు కాపీలు ఉచితముగా పంపబడును. నూతనముగా యిచ్చిన దాతల పేర్లు ఆయా మాసము పత్రికలో వేయబడును.

2. వివిధ వైఖానస సంఘాలు ఒక్కొక్క గ్రంథమునైననూ స్వీకరించి వారి శక్త్యానుసారము ముద్రించుట : ఏ యే సంఘము వారు ఏ యే గ్రంథమును ముద్రించదలచు కున్నదీ తెలిపినచో ఆ విషయము పత్రికలో ప్రకటించబడును. దీనివలన ఒకే పుస్తకమును యిద్దరు చేపట్టు పొరబాటు లేకయుండును.

3. చిన్న చిన్న పుస్తకములు ధారావాహికముగా ప్రతినెలా శ్రీ వైఖానస పత్రిక ద్వారా ప్రచురించుట : ప్రతినెలా 5 లేక 6 పేజీలు పత్రికలో దీనికి కేటాయించబడును. పత్రిక చందాదారులకు గ్రంథములు స్వీకరించు అవకాశము కలుగును. పత్రికలో ప్రచురించిన గ్రంథములు విడిగా ముద్రించ బడవు. యీపని చేసిన బాగుండునని అందరి అభిప్రాయము కావచ్చును. కాని ఒక Purpose గా పత్రికలో వేయబడిన వాటిని విడి గ్రంథములుగా వేయదలచుకోలేదు. పత్రిక చందాదారులకు అది ఒక privilege గా వుంటుంది. పత్రికకు చందాలు కట్టి ఆ మరుసటి నెల నుంచీ వచ్చే గ్రంథములు పత్రిక ద్వారా స్వీకరించగలరు.

పాత పత్రికలు లభ్యము అయితే మాత్రమే పంపగలము. ఆసక్తి గలవారు పత్రికకు చందాదారులుగా వారి వారి శక్త్యానుసారము చేరవలసిందిగా కోరుచున్నాము.

4. యితర సంస్థల ద్వారా గ్రంథ ముద్రణ చేయించుట : యీ కార్యక్రమములో వైఖానసులందరూ పాల్గొని పై నాలుగు అంశములలో ఏదో ఒక అంశమునకు చేయూత నివ్వవలసినదిగా ప్రార్థించుచున్నాము. ఎంతో సంపాదిస్తాము, ఎంతో ఖర్చు పెడుతూ వుంటాము. ఋషి ఋణము తీర్చుకొనుటకు యిదొక మహదవకాశము. ఏ ఒక్కరూ ఈ బృహత్కార్యమును చేయలేరు గనుక అందరమూ కలసి చేద్దాము. చేయీ చేయీ కలుపుదాం. గ్రంథముల ముద్రణ త్వరలో పూర్తిగావించి సంఘసేవలో భాగస్వాములుగా నిలచిపోదాం.

సభకు విరాళములు పంపండి; లేదా ఆయా సంఘాలకు విరాళములివ్వండి; లేదా పత్రికకు చందాదారులు కండి, లేదా అన్నిటికీ సహాయ పడండి. మీ ఆర్థిక స్తోమతను సద్వినియోగ పరచండి. ఉత్సాహముతో ఈ కార్యక్రమమునకు చేయూత నివ్వవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

నగదు రూపమున గాని, డి.డి. ద్వారా గాని విరాళములు ఈ దిగువ చిరునామాకు పంపవలెను.

కార్యదర్శి,
శ్రీ వైఖానస దివ్యసిద్ధాంత వివర్ధినీ సభ (రిజిష్టర్)
రింగ్ రోడ్, తిరుమల - 517 507.

వైఖానస యూత్ ఫోరం - ఆంధ్రప్రదేశ్ వారి

మనవి

నూతన సంవత్సరము మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

98 జనవరి నెలలో ప్రకటించవలసిన యూత్ న్యూస్ బులిటెన్‌ను అనివార్య కారణముల వలన ప్రకటించ లేకపోయినాము. 98, ఫిబ్రవరి నెలలో పంచమ వార్షికోత్సవ వివరములతో ప్రకటించగలమని మనవి చేయుచున్నాము

రాబోవు పంచమ వార్షికోత్సవములో ఉత్తమ విద్యార్థులకిచ్చు బహుమతి ప్రదానమునకు 7, 10, ఇంటర్, డిగ్రీ (B.A., B.Com., B.Sc., B.Tech) పోస్టు గ్రాడ్యుయేషన్ (M.A., M.Com., M.Sc., M.D., M.S., M.Tech) లెవెల్‌లో 60% పైన మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు, వారి వారి మార్కుల లిస్టులు, జిరాక్సు కాపీలతో ది 31-1-1998 లోపుగా మాకు చేరునట్లు ఈ క్రింది చిరునామాకు పంపించవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

అగ్నిహోత్రం చక్రధరాచార్యులు, ప్రధాన కార్యదర్శి
1-4/6-18, కామకోటి నగర్,
విజయవాడ - 520 012

వార్తలు

ప్రకాశం జిల్లా వైఖానస ఉద్యోగుల మరియు అర్చకుల పంచమ వార్షికోత్సవం

ప్రకాశం జిల్లా వైఖానస ఎంప్లాయిస్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పంచమ వార్షికోత్సవం ది 28-12-97 ఆదివారం ఒంగోలులోని వేమూరి లక్ష్మణ కళ్యాణ మండపము నందు అత్యంత వైభవంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచియేకాక విజయవాడ నుంచి వైఖానస యూత్ ఫోరమ్ అధ్యక్షులు, కార్యదర్శి తదితర ప్రముఖులు శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులు గారు, డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు గారు, మరియు డా॥ దీవి కోదండ రామాచార్యులు గారు సభకు విచ్చేసి శోభను తెచ్చిరి.

శ్రీమాన్ పరాంకుశం శ్రీనివాసాచార్యులుగారు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం డా॥ నారాయణం వెంకట రమణాచార్యులు గారు సంస్థ పతాకావిష్కరణ చేసిరి. అష్టావధాని యన్. బాలసుబ్రహ్మణ్యం గారు సభకు ఆహ్వానం పలుకగ అసోసియేషన్ అధ్యక్షులు యన్. శ్రీనివాసాచార్యులుగారు ప్రారంభోపన్యాసం కావించారు. యన్.వి. రమణాచార్యులు గారు కార్యదర్శి నివేదికను చదివిరి.

అసోసియేషన్ వారిచే రికార్డింగ్ చేయబడిన ప్రకాశం జిల్లాలోని వైఖానసాగమ పండితుల మరియు పౌరాణికుల ఆడియో క్యాసెట్లను వరునగా డా॥ దీవి కోదండరామాచార్యులు, అగ్నిహోత్రం రంగాచార్యులు (వాణీప్రెస్), దీవి శ్రీనివాస కృష్ణ మరియు దీవి హనుమాచార్యులు గార్లచేత ఆవిష్కరింపబడెను.

ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమాన్ ఎ. ధన్వంతరి, ఉపన్యాసకులుగ ఆహ్వానింపబడిన శ్రీమాన్ డి.యన్. దీక్షిత్ వారి వారి సహజ శైలిలో వైఖానస విశిష్టాన్ని గురించి, అర్చనా విధానం గురించి ఉపన్యసించిరి.

గత అయిదు సంవత్సరములుగ ప్రకాశం జిల్లా వైఖానసులకు విశిష్ట సేవలందించిన నల్లూరు రంగనాధాచార్యులు గారిని వారి సతీమణిని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీమాన్ దీవి రంగాచార్యులు, స్వర్ణ, శ్రీ వైఖానస సంఘం పాలక వర్గం, వైఖానస ఎంప్లాయిస్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యులు, వనితా విభాగం పాలక వర్గ సభ్యులు ఘనంగా దుశ్శాలువాలతో సత్కరించారు. అసోసియేషన్ పక్షాన అధ్యక్షులు శ్రీమాన్ నారాయణం శ్రీనివాసాచార్యులు ఉద్యోగ విరమణ చేసి వారి స్వస్థలం వెళుతున్న సందర్భంగా రంగనాధాచార్యులు వారికి సువర్ణ అంగుళీయకమును ప్రదానము చేయగా డా॥ గంజాం శ్రీనివాసమూర్తి ఆచార్యులుగారి కృషి వల్లనే ప్రకాశం జిల్లాలోని వైఖానసులు చైతన్యవంతమై అనేక ప్రగతి శీలక కార్యక్రమాలు అమలు పరచి తద్వారా రాష్ట్ర వైఖానస సంఘాలకు ఆదర్శవంతంగా నిలచిందని వారు ఒంగోలు లోనే స్థిర నివాసంగా ఉండిపోయేటట్లుగ సోదర వైఖానసులు చొరవతో ప్రయత్నించాలని కోరినారు.

వైఖానస వనితా విభాగం వారి ప్రథమ వార్షికోత్సవం కూడా అదే వేదికపై నిర్వహించారు. డా॥ రాధాదేవి అధ్యక్షత వహించగా శ్రీమతి గంజాం లక్ష్మీసారంగపాణి

కార్యదర్శి నివేదికను చదివారు. అనంతరం పొన్నూరు వాస్తవ్యురాలైన కుమారి పరాశరం శేషుకుమారి గారు ఉపన్యసించినారు. వారికి వనితా విభాగం అధ్యక్షురాలైన శ్రీమతి యన్. రాధాదేవి శాలువా కప్పి, జ్ఞాపికను ప్రదానం చేసిరి.

సాయంకాలపు సమావేశమునకు డా॥ గంజాం శ్రీనివాసమూర్తి అధ్యక్షత వహించగా, యూత్ ఫోరమ్ కార్యదర్శి శ్రీమాన్ అగ్నిహోత్రం చక్రధరాచార్యులు, విజయవాడ ముఖ్య అతిథిగా పాల్గొనిరి. వైఖానస యూత్ ఫోరమ్ వారి కార్యక్రమాలను గూర్చి వివరించిరి.

ఈ సందర్భంగా స్వర్గీయు డా॥ గంజాం రాఘవాచార్యులు గారి స్మృత్యర్థం వారి కుమారుడైన డా॥ జి. శ్రీనివాసమూర్తి గారిచే ప్రచురించిన "భగవాన్ శ్రీ వికనస మహర్షి అవతారం" అను పుస్తకమును ఆవిష్కరింపజేసి సభకు విచ్చేసిన వైఖానసులకు పంచి పెట్టిరి.

ఆగమ పండితులు శ్రీమాన్ నల్లూరు వెంకట శితారామాచార్యులు- బాపట్ల, డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు- విజయవాడ, శ్రీమతి గంజాం లక్ష్మి- ఒంగోలు, శ్రీమాన్ ఎమ్.వి. శేషాచార్యులు- మార్టూరు వారిని సన్మానించిన తరువాత తిరుమల వేదపాఠశాలలో 8 సం॥ములు వైఖానస ఆగమం పూర్తి చేసిన విద్యార్థులకు మరియు వివిధ స్థాయిలలో విశేషంగా రాణించిన వైఖానస విద్యార్థులకు రజిత పతకములు దాతల చేతుల మీదుగా ప్రదానము చేయబడినవి.

సంఘ కార్యదర్శి శ్రీమాన్ యన్.వి. రమణాచార్యులు వందన సమర్పణ చేయగా సభ ముగిసింది.

పుస్తక సమీక్ష

శ్రీ వల్లభరాయ దేవ స్తోత్రమ్ (సంస్కృతము)

శ్రీ శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీ పీఠాధీశ్వర పరమహంస పరివ్రాజకాచార్యవర్య జగద్గురు శ్రీ శ్రీ నృసింహానంద భారతీ మహాస్వామి వారిచే సంస్కృతములో రచింపబడిన ఈ గ్రంథములో శ్రీ వల్లభరాయదేవ సుప్రభాతము, శ్రీ రాజ్యలక్ష్మీదేవీస్తోత్రము, శ్రీ ప్రసన్నాంజనేయ సుప్రభాత స్తోత్రము మొదలగునవి తెలుగు తాత్పర్య సహితముగా గలవు. స్వర్ణ గ్రామమున అర్చారూపియై యున్న స్వామి వారి ఛాయా చిత్రము కూడా కలదు. మధురాతి మధురంగా, అమృతోపమానముగా రచింపబడిన ఈ పుస్తకములోని ప్రతిశ్లోక మొక రసగుళికయే. భక్త జనులకు నిత్య పఠనీయమగు ఈ పుస్తకమూల్యము 20- రూపాయలు. పుటలు 58.

గోదాదేవి (తెలుగు)

మధుర భక్తికి మణిదీపము వంటిదైన శ్రీ గోదాదేవి కథను బాలలకు సహితము వివరించుటయే రచనా లక్ష్యముగా పెట్టుకొని శ్రీమాన్ దీవి రంగాచార్యులుగారు చక్కని సులభ శైలిలో అందమైన గేయ కావ్యంగా వ్రాసారు. ఇందలి పుటలు 72, మూల్యము 25 రూపాయలు.

పై రెండు గ్రంథముల ప్రాప్తిస్థానము :

డాక్టర్ దీవి హనుమాచార్యులు,

స్వర్ణ (P.O.), ప్రకాశం జిల్లా - 523 170

భావింప భరత వేదాంత దీపమదిగో ..... !

నైమిశక్షేత్ర మహాత్మ్యం

పావనములకెల్ల పావన వనము .....

అదిగో ..... ! అదిగో అల్లదిగో నైమిశ క్షేత్రము.

అది సోమవతీ అమావాస్య పర్వదినము. ఉషోదయ కాలము. గోమతీ తరంగాలపై దినకరుని కిరణాలు ఆశీఃపుష్పాలు చల్లినట్లున్నాయి. నిశ్చల సమాధి మగ్నులైన ఋషుల వలె నిలచినవి చెట్లు. "స ఏకో బ్రహ్మణ ఆనన్ద :" అంటూ వేదాన్త చర్చలు చేసి చేసి ఈ పవిత్ర భూమిని వదలి వెళ్ళలేని ఋషిలా ఉండుండి ఓనెమలి షడ్జమంలో పలుకోంది. భక్తునికి ముక్తి మార్గం చూపే సలక్షణుడైన అర్చకునిలా ఉన్నది, రైల్వేస్టేషన్‌లోని **"నైమిశారణ్య"** మనే పెద్దక్షరాల పచ్చని బోర్డు. స్వామి వారి తిరువీధి ఉత్సవంలో మందగమనంతో సాగే భద్రగజంలా మెల్లగా వచ్చిన రైలు స్టేషన్‌లో ఆగింది. రైలులోని ప్రతి బోగీ ఓ పూర్ణ కుంభంలా ఉంది. పెట్టె లోపల ఎంత మందో పైన కూడా అంతే జనం. ధోవతీల వారు, తలపాగాల వారు, భిన్న భిన్న ప్రాంతీయ వేషభాషల వారు. దారులన్నీ జన సందోహంతో, రోడ్లన్నీ వాహనాల సందడితో నిండిపోతున్నాయి. వేదకాలంలో దీర్ఘసత్రాది యాగాలకు విచ్చేసిన మునిగణంలా నేల ఈనినట్లు ఎటు చూచినా జనమే. నైమిశంలో ప్రతి నెలలోనూ అమావాస్య నాడు ఓ తిరణాల, ఓ మేళా - ఎందుచేత ? ఏమిటి ..... ?

క్షేత్ర మాహాత్మ్యం :

భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞాన వెలుగులను విశ్వమంతటా వెదజల్లిన వేదాంత దీపస్తంభము నైమిశారణ్యము. విశ్వ కల్యాణ కాముకులైన ఋషులు మానవధర్మ మర్మాలను దర్శించిన నేల నైమిశారణ్యము. నారాయణ పరాయణులైన మునులు భక్తితో హృదయ మధనం చేసి, వేదాల సారం తీసి, ఉపనిషత్తులుగా అమృత వాక్కులు ప్రవచించిన భూమి ఇది. వేదవ్యాసుని మేధస్సు నుండి అష్టాదశ పురాణాలు ప్రభవించిన ప్రదేశమిది. ఋషులు, చక్రవర్తులు యజ్ఞాలలో సమర్పించిన హవిస్సులను అందుకొన్న దేవతలు సంప్రీతులై హవ్య వాహనుని ద్వారా శ్రద్ధా మేధా యశస్సులను, ఆయుర్వర్చస్సులను అందించిన వేదిక నైమిశారణ్యము.

ఈ పవిత్ర క్షేత్రమును గూర్చి అనేక పురాణాలలో కనిపించే ఒక కథ.

కలియుగారంభంలో శాంతికాముకులైన ఋషులంతా బ్రహ్మను చేరి నమస్కరించారు. కలి ప్రభావం సోకని పవిత్ర ప్రదేశాన్ని తెలుపమని ప్రార్థించారు. అప్పుడు చతుర్ముఖుడు ఒక మనోమయ చక్రాన్ని సృజించి దానిని అనుసరించమన్నాడు. అది నిర్దేశించిన స్థలాన్ని పవిత్రంగా భావించి తపోయజ్ఞయాగాదులను జరుపమన్నాడు. ఆ చక్రం యొక్క నేమి (అంచు) భూమిని తాకిన అరణ్యం "నైమిశారణ్యంగా" సార్థకమైనది. ఆ చక్రము సోమవతీ అమావాస్య నాడు భూ పతనమైనది. ఆ ప్రదేశం నుండి జలధార పెల్లుబికింది. దానికి "చక్రతీర్థ" మని పేరు. సకల నదీనదహ్రద సముద్ర జలాధి దేవతలు ఆనాడు చక్ర తీర్థంలో ఉండునట్లు అనుగ్రహించటం చేత చక్రతీర్థ స్నానము అత్యంత పుణ్యప్రదమైనది. వేల సంవత్సరాల నుండి అమావాస్య రోజున చక్రతీర్థ స్నానానికి క్షేత్ర సందర్శనానికి వేలు లక్షలుగా భక్త కోటి తరలివస్తుంది.

వాల్మీకి రామాయణం ఉత్తర కాండననుసరించి సీతాపరిత్యాగం చేసిన తరువాత శ్రీరాముడు అశ్వమేధం చేసిన దీ నైమిశారణ్యంలోనే. అగ్ని పునీతయైన సీతను మరల పరీక్షించుట సహించలేని భూమాత సీతను తనలో దాచుకొన్నదిక్కడే. దగ్గరలో మిశ్రిత్ అనే గ్రామం. మహాదాత దధీచి మహర్షి ఆశ్రమమది. ఆ ప్రక్కనే సీతాపుర్- పరమ భాగవతోత్తముడు ప్రహ్లాదుడు శుక్రాచార్యుని ద్వారా "పృథివ్యాం నైమిశం పుణ్య" మని విని తీర్థయాత్రకు తరలి వచ్చి అలౌకికానందాన్ని పొందినది ఈ క్షేత్రములోనే.

అష్టాదశ శక్తి పీఠాలలో నైమిశారణ్యం ఒకటి. **"ప్రయాగే లలితాదేవీ నైమిశే లిఙ్గధారిణీ"** అన్న దేవీభాగవతమును అనుసరించి ఇక్కడి అమ్మవారికి లింగధారిణీ లలితాదేవి అని పేరు. చక్రతీర్థ స్నానం, లలితా దేవి దర్శనం ఇక్కడ విశేష పుణ్య ప్రదములు.

కృత త్రేత ద్వాపర కలి ఈ నాలుగు యుగాలలోనూ సురులకు విహరణ స్థలమై, భారతీయ ఋషులకు నివాస యోగ్యమై సనాతన ధర్మ శంఖం పూరించి, విశ్వశాంతిని ప్రతిధ్వనింపచేసిన తీర్థరాజము నైమిశారణ్యము ఒక్కటే అని చెప్పవచ్చు.

భౌగోళిక స్థితి :

నైమిశారణ్యం ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్ జిల్లాలో ఉన్నది. వైష్ణవ క్షేత్రము, గోమతి నదీ తీరము. 84 క్రోసులు విస్తరించిన అరణ్యము. ఈ క్షేత్రము హౌరా నుంచి డెహరాడూన్, అలహాబాద్ నుంచి సహరన్‌పూర్ వెళ్ళే మార్గంలోనూ బాలామవూ నుంచి సీతాపూర్ వెళ్ళే మార్గంలో ఉన్నది.

నైమిశారణ్యం, నీమసార్, నీమ్‌ఖార్ అని పిలువబడుచున్నది. నీమ్ (వేప) చెట్లు ఎక్కువ, మామిడి, విభిన్న ఫల, యజ్ఞ వృక్షాలతోనూ, నిలువెత్తు దర్భపొదలతోనూ, ఆశ్రమ మృగాలతోను పక్షి సంతతితోనూ, శోభిల్లే సుందర అరణ్యము.

దర్శనీయ స్థలాలు :

చక్రతీర్థము, లలితా దేవి మందిరము, వ్యాసగద్ది, సూతగద్ది, హనుమాన్ టిలా, గోమతీ స్నానము, తీర్థయాత్రాభిలాషులను మరల మరల పిలుస్తుంటాయి.

84 క్రోసుల విస్తీర్ణం గల నైమిశారణ్యమునకు ఫాల్గుణ మాసంలో "వన ప్రదక్షిణ" చేయటం, అందులో 11 స్థలాలను దర్శించటం అగణ్య పుణ్య దాయకం. ఇక్కడ ఈ వన ప్రదక్షిణ చక్రతీర్థం వద్ద చంద్రగుప్త విక్రమాదిత్యుడు ప్రతిష్ఠించినట్లు చెప్పబడుచున్న విఘ్నేశ్వర ఆలయం నుంచి ఆరంభమౌతుంది.

అహల్యాబాయి ఇతర క్షేత్రాల వలెనే నైమిశమును కూడా పునరుద్ధరించినట్లు చరిత్ర చెబుతున్నది.

స్వయం వ్యక్త స్థలం :

వైఖానసాగమాలలో భగవంతుడు తనకుతానుగా ప్రకటితమైన ప్రదేశానికి స్వయం వ్యక్త స్థలమని, ఆ మూర్తి ఆరాధన శతయోజనముల వరకు సత్ఫలితాలను ఇస్తుందని చెప్పబడినది. భారతదేశంలో ఈలాంటి స్వయం వ్యక్త స్థలాలు ఎనిమిది ఉన్నాయి. అవి అష్టవైకుంఠాలుగా ప్రసిద్ధి చెందినాయి.

ఉత్తర భారతం	దక్షిణ భారతం
1. సాలగ్రామం (ముక్తినాథ్)	1. తిరుమల
2. బదరికాశ్రమము	2. శ్రీ రంగము
3. పుష్కర క్షేత్రము (రాజస్థాన్)	3. శ్రీ ముష్ణము
4. నైమిశారణ్యము	4. మంగళాద్రి

వాటిలో నైమిశారణ్యం ఒకటి. వైష్ణవులకు అత్యంత దర్శనీయ స్థలములైన 108 దివ్య తిరుపతులలో నైమిశం ఒకటి.

వైఖానసులకు జన్మక్షేత్రము :

ఈ క్షేత్ర రాజము అందరికీ పుణ్యక్షేత్రమైతే వైఖానసులకు జన్మక్షేత్రం కూడా. విఖనోమునీంద్రులు శ్రావణ శుక్ల పూర్ణిమ నాడు నైమిశంలో అవతరించారని మనకు విదితమే. ఇక్కడ శ్రీమన్నారాయణుడు వనరూపి అని ప్రతీతి. అతి పునీతమైన ఈ శ్రీ వైష్ణవ క్షేత్రంలో ది 29-5-96న శ్రీ భూ సమేత వెంకటేశ్వరస్వామి, భగవాన్ విఖనో మహర్షుల దివ్య ప్రతిష్ఠామహోత్సవం నయనానందకరంగా జరిగినది. నాటి నుండి నిత్యోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాలు శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రానుసారం జరుగుచున్నాయి. ప్రతి వైఖాననుడు తప్పక దర్శించవలసిన దివ్యక్షేత్రము నైమిశారణ్యము.

"తన్నైమిశం మంగళ మాతనోతు."

(గత సంచిక తరువాయి)

నవమప్రశ్నే తృతీయః ఖణ్డ ఃః

17. అదే విధముగా అతని భార్యయు బ్రహ్మచారిణియై యుండవలయును.

18. తాను మాత్రము అగ్నికి ప్రదక్షిణము చేసి నెయ్యితో ప్రాజాపత్య, ధాతాది, మిందాహుతులను, విచ్ఛిన్నమును, ఐన్ద్రము, వైశ్వదేవం, వైష్ణవం, బ్రాహ్మం, విష్ణోర్ను కాదులను, ప్రాజాపత్య సూక్తము దాని వ్రతబంధమును, తిరిగి ప్రధానములను హోమము చేసి ప్రాజాపత్య వ్రత బంధను నాచరించ వలయును.

19. నిలబడి "దేవస్యత్వా, యోమేదణ్డ" అను రెండు మంత్రములతో దణ్డమును ధరించవలెను. వంకరలు లేని వెదురు కర్రలను రెంటిని కలిపి దణ్డముగా చేయవలెను. అదణ్డము అయిదు లేక ఏడు లేక తొమ్మిది కణుపులు గలదిగా గాని, లేక పాదాది కేశాన్తం పొడవు గలదిగాగాని అయివుండ వలయును.

20. "యేనదేవా" మంత్రముతో కమణ్డలమును, మట్టి తెచ్చుకొనుటకు ఒక పాత్రను, పూర్వమువలె చెప్పులు, గొడుగును స్వీకరించవలెను.

21. గార్హపత్యాద్యగ్నులను ప్రజ్వలింపచేసి అగ్నిహోత్రము నందు హోమము చేసి, ఆహవనీయము నందు ప్రాజాపత్య, విష్ణు సూక్తములను, అన్నిటియందు "అగ్నయే స్వాహా, సోమాయ స్వాహా, విష్ణవేస్వాహా" అని హోమము చేసి అగ్నిని అరణియందు ఆరోపణము చేయవలెను.

22. అడవి యందుగాని, కొండ మీదగాని, జన సంచారము లేని నదీ తీరమునగాని ఆశ్రమము నిర్మించుకొని యథోక్తముగా అగ్నికుండములను నిర్మించు కొనవలెను.

23. భార్యతో సహా అగ్నిని, పాత్రలు మొదలగు సంభారములను తీసుకుని వాన ప్రస్థాశ్రమము స్వీకరించవలెను.

శ్రీ వైఖానస పత్రిక

ఓం నమో నారాయణాయ
ఓం నమో భగవతే వాసుదేవాయ
శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే

ఈ మంత్ర రత్నములను అందఱూ స్మరించుచుండవలయును

వ్యవస్థాపకులు : కీ॥శే॥ **"బాలకళానిధి" దీవి శేషాచార్యులు**

సంపాదకులు :
దీవి విఖనసాచార్యులు

ఉప సంపాదకులు :
వేదాంతం రామకృష్ణమాచార్యులు
అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :
A. శ్రీనివాసాచార్యులు
దీవి వెంకట్రామాచార్యులు
వాదవల్లి జానకి రామానుజాచార్యులు
P. వెంకట రమణాచార్యులు

చందా వివరములు

మహారాజ పోషకులు	రూ.5000/-
రాజపోషకులు	రూ.2500/-
పోషకులు	రూ. 1116/-
సంవత్సర చందా	రూ. 70/-
విడి పత్రిక	రూ. 6/-

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గాని, సంపాదవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారు గాని వాటికి బాధ్యత వహించజాలరు.

విషయసూచిక

		పేజి
1.	సంపాదకీయం	1
2.	వేదమన్త్రః	3
3.	యజ్ఞోవై విష్ణుః పంచ మహాయజ్ఞ వివరణము	4
4.	శ్రీ వైఖానస గ్రంథములు	13
5.	వేదాన్తము - శ్రీ వైఖానస శాస్త్రము	18
6.	ఓ నమో విష్ణవే	21
7.	శ్రీ విఖనసాచార్య స్నపన కట్యమ్	25
8.	ఖగోళశాస్త్ర విజ్ఞానము	29
9.	విఖనస తాంబూలములు	33
10.	గ్రంథముద్రణ ప్రణాళిక	35
10.	వార్తలు	37
11.	పుస్తక సమీక్ష	38
12.	భావింప భరత వేదాంత దీపమదిగో	39

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక
S.V.D.S.V. సభ కార్యాలయం
రింగురోడ్డు - తిరుమల
చిత్తూరు జిల్లా - 517 504
ఫోన్ : 77282

శ్రీ వైఖానస పత్రిక
వైద్య సేవాసదన్,
రాజ్ యువరాజ్ ఎదురుగా
గాంధీనగర్, విజయవాడ - 520 003
ఫోన్ : 574243